

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 8 | మే | 2025 | పేజీలు : 22




# భారత్ మెరుపు దాడి....

## ఆపరేషన్ సింధూర్

అందరి నోట జైహింద్

ఆపరేషన్ సిందూర్ ను స్వాగతించిన

ఉమ్మడి జిల్లా వాసులు ,నేతలు

ఉగ్రవాదం పై ఉక్కు పాదం కొనసాగాలని పిలుపు

6 లో

## వీరభద్రుడి ఆభరణాల లాకర్ తాళం మాయం..?

నాలుగేళ్లుగా తెరుచ్చుకొని బ్యాంకు లాకర్..!

వీరన్న ఆభరణాలపై అధికారుల అలసత్వం



8 లో

## పుష్కరాల్లో ప్రత్యేక ఆకర్షణగా సరస్వతి మాత విగ్రహం



8 లో

పేదవారి కళను నెరవేర్చడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




# అప్పుల బాధతో ఉన్నప్పటికీ సంక్షేమ ఫలాలు అమలు

వెంకటాపురు నూగూరు మే 7 సూర్య మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని, పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లో అంచనా విలువ 60 లక్షల నిధులతో ఉపకార్య నిర్వాహక ఇంజనీర్ (పి.ఆర్) కార్యాలయ భవన నిర్మాణ పనులకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా లతో కలిసి శంకుస్థాపన చేశారు. పాత్రపురం గ్రామంలోని రైతు వైదిక లో మిగతా 2లో..

## అనుకున్న విధంగా పనులు జరగడం లేదు

ఇప్పటికే ఎంతో ఆలస్యమైంది

మూడు షిఫ్ట్ లలో పనులు కొనసాగాలి

అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

పనుల పురోగతిపై దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్ రావు అసంతృప్తి

2 లో



## సూర్య కథనానికి స్పందించిన నడి కూడ విద్యుత్ శాఖ అధికారులు



2 లో



నిరుపేదలైన అర్హులకు

## ఇందిరమ్మ ఇళ్లు

గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్

2 లో

## సిపిఐ మావోయిస్టు పార్టీ సభ్యుల లొంగుబాటు

లొంగిపోయిన సభ్యులకు పునరావాసం

సత్ఫలితాలు ఇస్తున్న పోరు కన్నా.. ఊరు మిన్న

మన ఊరికి తిరిగి రండి

జనజీవన స్రవంతితో నూతన జీవితం

ములుగు జిల్లా ఎస్పీ శబరీష్

6 లో






## సూర్య కథనానికి స్పందించిన నడి కూడ విద్యుత్ శాఖ అధికారులు

నడికుడ మే 7 మేజర్ న్యూస్ సూర్య: విద్యుత్ తో అన్నదాతలకు పొంచి ఉన్న ప్రమాదం. అనే కథనానికి నడికుడ మండల విద్యుత్ శాఖ అధికారి స్పందించి నడికుడ మండలం ముస్తాలపల్లి గ్రామ శివారులోని వంగి ఉన్న విద్యుత్ స్తంభాలను వేలాడుతున్న వైర్లను పరిశీలించి మరమ్మత్తు పనులు చేయించడం జరిగింది. నడి కూడ మండల పరిధి లో గ్రామాలలో గాని వ్యవసాయ భూములలో గాని విద్యుత్ స్తంభాలు ఒక సైడ్ వంగి ఉన్న మరియు వైర్లు వేలాడుతున్న ట్రాన్స్ఫరమ్స్ వద్ద పెను ప్రమాదం ఉన్న సమాచారం తెలియజేయాలని అట్టి సమస్యను వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం అన్నదాతలు మాట్లాడుతూ ముస్తాలపల్లి గ్రామంలో నెలలబడి పరిష్కారం కానీ విద్యుత్ సమస్య సూర్య పత్రిక కథనం రావడంతో పరిష్కారం కావడం చాలా సంతోషకరంగా ఉందని సూర్య దిన పత్రిక యజమాన్యానికి మరియు పత్రిక రిపోర్టర్లకు రుణపడి ఉంటామని వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.

## నిరుపేదలైన అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు

### గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్



జనగామ అర్బన్, మే 07, మేజర్ న్యూస్ సూర్య: నిరుపేదలైన అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్ పేర్కొన్నారు. బుధవారం జనగామ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్₹ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, అలాగే దరఖాస్తుదారుల పరిశీలన ప్రక్రియపై అన్ని మండలాల ఎంపిడిఓలు, ఏఈలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు అర్హులకే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా ఉండాలని, ఇందిరమ్మ ఇళ్లు 600 స్క్వేర్ ఫీట్ కన్నా ఎక్కువ కాకుండా, 400 స్క్వేర్ ఫీట్ కన్నా తక్కువ కాకుండా ఇళ్లు నిర్మించాలన్నారు. ఇంటి నిర్మాణానికి ఒక దఫా డబ్బులు కూడా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమ అయ్యిందన్నారు. ఇళ్ల నిర్మాణానికి నూతన పద్ధతు లను ఉపయోగించాలని, వాటిపై అవగాహన పెంపొందించాలని సూచించారు. ఒకటో విడతలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో పురోగతి బాగుందని, పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల మార్కింగ్ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని, ఎప్పటికప్పుడు సర్వే చేసిన వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల అర్హుల ఎంపిక కోసం చేపట్టిన సర్వేను వేగవంతం చేయాలన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద పైలట్ గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాల మంజూరుకు పోర్టల్ లో వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. అంతకుముందు జిల్లాలోని లింగాల ఘనపురం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జరుగు తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్ సందర్శించి, పరిశీలించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, ఫార్మాట్ పత్రంతో వివరాలను పక్కాగా నమోదు చేయాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సరైన విధంగా నిర్వహించాలని తెలిపా.ఆ పత్రాలను కూడా అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలని ఆదేశించారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పీడీ మాత్రు నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ గోపీరాం, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చైతన్య కుమార్, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో ఉన్నప్పటికీ సంక్షేమ ఫలాలు అమలు

మొదటి పేజీ తరువాయి..

ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మంత్రి అందచేశారు. ఈ సందర్భంగా పలుచోట్ల ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో మంత్రి పొంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రంలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పులు చేసి ప్రజలపై పెను భారం మోపిందని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత పాలకులు చేసిన అప్పులు తీర్చడంతో పాటు సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని వివరించారు. ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని, వెంకటాపూరం మండలాలలో నిరుపేదలు ఇండ్లు నిర్మించుకోవడానికి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఈరోజు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని తెలిపారు. గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేయడానికి కార్యక్రమాలను చేపట్టిన ఈ సంవత్సరం ఉగాది నుండి ధనికుడు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందించాలని లక్ష్యంతో ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందజేస్తున్నామని అన్నారు. గతంలో పాలించిన దొర కాలంలో అరకొరగా ఉద్యోగ అవకాశాలు కల్పించగా నేటి ప్రజా ప్రభుత్వం పది నెలల కాలంలోనే 57 వేల 662 ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం భూ భారతి చట్టం తెచ్చి పేద రైతులకు చుట్టంగా మార్చిందని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు భరోసా కల్పించాలని ఉద్దేశంతో రాజీవ్ వికాస్ పథకం కింద ఆర్థిక సహాయం చేయాలని లక్ష్యంతో అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, అర్హులైన వారందరికీ జూన్ 2వ తేదీన ఆరువేల కోట్ల రూపాయలను అందజేయడం జరుగుతుందని అన్నారు. నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు నూతన



పరిజ్ఞానంతో విద్యను బోధించడానికి చర్యలు తీసుకోవడంతో పాటు నిరుపేదలు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద వైద్య సేవలు పొందడానికి పది లక్షల రూపాయలను పెంచడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం పేదల పట్ల సవతి తల్లి ప్రేమ కనపరిచినప్పటికీ నేటి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పేదల కన్నీళ్లను చూడచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని, రానున్న రోజులలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి మెరుగుపరిన అనంతరం నూతన పథకాలను అమలు చేయడం జరుగుతుందని మంత్రి వివరించారు.ఈ కార్యక్రమములలో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# అనుకున్న విధంగా పనులు జరగడం లేదు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి/ కాళేశ్వరం మే 07 మేజర్ న్యూస్: అనుకున్న విధంగా పనులు జరగడం లేదని ఇప్పటికే ఎంతో ఆలస్యమైందని మూడు షిఫ్ట్ లలో పనులు కొనసాగాలని పనులు సకాలంలో పూర్తి చేయకపోతే కఠిన చర్యలు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని పుష్కర పనుల పై దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్ రావు అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం కాళేశ్వరం వద్ద జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సరస్వతి పుష్కరాల ఏర్పాట్లను దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా విఐపి ఘాట్లు, గోదావరి ఘాట్లు, టెంట్ సిటీ, గోదావరి హారతి ప్రాంతం, పుష్కర స్నానాల ప్రాంతం, 100 గదుల సత్రం, హెలిప్యాడ్ తదితర ఏర్పాట్లను ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు అనే పదం వాడొద్దని సూచించారు. ప్రతి రోజు చాలా ముఖ్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా సరస్వతి పుష్కరాలు నిర్వహిస్తుందని ప్రాధాన్యతను గమనించి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ లో సీఎం పుష్కరాల ఏర్పాట్ల పనులను అడిగి తెలుసుకున్నారని, బాధ్యత తీసుకోవాలని సూచించారని తెలిపారు. పనుల్లో జాప్యం జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో జరిగిన గోదావరి, కృష్ణా పుష్కరాలను దృష్టిలో. పెట్టుకుని భక్తులకు ఎలాంటి సమస్య రావొద్దని, భక్తులు సంతోషంగా వచ్చి పుష్కర స్నానాలు ఆచరించేలా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. పనులు పర్యవేక్షణ కు ప్రత్యేక అధికారులను నియమించి విధులు కేటాయించి పర్యవేక్షణ చేయాలని వివరించారు. అదనపు సిబ్బందిని నియమించాలని సూచించారు. ప్రతి రోజు విఐపి, పీఠాధిపతులు వస్తారని తెలిపారు. మొట్టమొదటి సారిగా జాయ్ రైడ్, టెంట్ సిటీ ఏర్పాటు చేస్తున్నారని జిల్లా కలెక్టర్ ను అభినందించారు. సివిల్ పనులు చాలా పెండింగ్ ఉన్నాయని, లోపాలు రావొద్దని తెలిపారు. రానున్న వారం రోజులు చాలా ముఖ్యమని చాలా కష్టపడి 24 గంటలు పనులు జరగాలని ఆదేశించారు. దేవాదాయ శాఖ పనులు నత్తనడకన జరుగుతున్నాయని, నిద్రావస్థలో ఉందని అసంతృప్తి వ్యక్తం చేసి చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతుల భూమిని లీజుకు తీసుకుని విఐపి ఘాట్ నుండి గోదావరి ఘాట్ వరకు తాత్కాలిక రహదారి నిర్మిస్తున్నారని, పుష్కరాల ప్రాధాన్యత గుర్తించి భూమి ఇచ్చిన రైతులను అభినందించారు. రెండు రోజుల్లో మంత్రి వస్తున్నారని, పనులు పూర్తి కావాలని ఆదేశించారు. పారిశుధ్యం అధ్వాన్నంగా ఉందని జడ్పీ సీఈఓ పర్యవేక్షణ చేయాలని, పారిశుధ్య పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు వ్యహరిస్తున్నారని సమన్వయంతో ఉండాలని సూచించారు. గోదావరి, కృష్ణా పుష్కరాలను విజయవంతం చేశామని అదే స్ఫూర్తితో సరస్వతి. పుష్కరాలను దిగ్విజయంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. రోడ్లు మరమ్మతులు చేయాలని, హెలిప్యాడ్ కో ఆర్డినేట్స్ పక్కాగా ఇవాలని సూచించారు. షవర్ పనులు పెండింగ్ ఉన్నాయని, అలాగే గోదావరిలోకి భక్తులు వెళ్లకుండా రక్షణ చర్యలు చేపట్టాలని, ప్రమాద హెచ్చరికల బోర్డ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ₹ మాట్లాడుతూ 15 న ముఖ్యమంత్రి వస్తున్నారని, సరస్వతి మాతా విగ్రహం ప్రారంభోత్సవం, పుష్కర స్నానం, దర్శనం, హారతి కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. గ్రాండ్ మానర్ లో చేయాల్సిన అవసరం ఉందని, పారిశుధ్యం, మంచినీరు, మరుగుదొడ్లు, రహదారుల మరమ్మతులు, విఐపి ఘాట్ నుండి గోదావరి ఘాట్ వరకు రహదారికి గ్రావెల్ వేయాలని తెలిపారు. పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. వాళ్ళు చేయలేదు... వీళ్ళు చేయలేదని చెప్పకుండా రేయింబవళ్లు అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి పుష్కరాలను విజయవంతం చేయాలని సూచించారు. ఏర్పాట్లు చేయడం మనందరి భాధ్యతని ఏ ఒక్కరిదో భాధ్యత కాదని టీము వర్కు గా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, దేవాదాయ శాఖ ఆర్జెసి రామ కృష్ణారావు, ఇరిగేషన్, పీఆర్, ఆర్ డబ్ల్యూఎస్, దేవాదాయ, విద్యుత్తు, వైద్య ఆరోగ్య శాఖ, డిఆర్డీఓ, సమాచార శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,

# అమరజీవి కా్రమేడ్ ఓంకార్

**- ఎంసి పి ఐ(యు) వర్ధన్నపేట సహాయ కార్యదర్శి ఉడుత గణేష్**

**-వర్ధన్నపేట లో శతజయంతి సభ పోస్టర్ ఆవిష్కరణ**



వర్ధన్నపేట మే 7, మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ సాయుధ పోరాట యోధులు అమరజీవి కామ్రేడ్ ఓంకార్ శతజయంతి ప్రారంభసభను ప్రజలు , ప్రజా తంత్ర వాదులు, మేదావులు, కవులు, కళాకారులు, విద్యార్థి,యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎంసి పి ఐ(యు) వర్ధన్నపేట సహాయ కార్యదర్శి ఉడుత గణేష్ అన్నారు. బుధవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోనీ అంబేద్కర్ సెంటర్లో ఓంకార్ శతజయంతి గోడపత్రికలు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా మచ్చా పూర్ వద్ద ఆసియా ఖండంలో అతి పెద్ద స్మారక స్తూపం వద్ద మే 12 వ తేదీన సాయంత్రం 4 గం లకు అమరజీవి కామ్రేడ్ ఓంకార్ శతజయంతి ప్రారంభస భను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ నర్సంపేట నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు అనేక సేవా చేశాడు. లక్షలాది భూములను పేద ప్రజలకు పంచాడు. కామ్రేడ్ ఓంకార్ అసెంబ్లీ టైగర్ గా పేరుగాంచారన్నారు. ఈ శత జయంతి సభకు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఉడుత అశోక్, బిక్షపతి, ఎండి కాజా పాషా , రాజు పాల్గొన్నారు.

### మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

## ఘనంగా వాసవీ మాత జయంతి వేడుకలు



ఏటూరునాగారం,బుధవారం 07 ( మేజర్ న్యూస్ సూర్య ): ఏటూరు నాగారం మండల కేంద్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణ ప్రాంగణంలో బుధవారం వాసవీ జయంతి సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం నుండి గణపతి పూజా, కుంకుమ పూజా, అమ్మవారికి అభిషేకం, నివేదన అనంతరం ఒడిబియ్యం కార్యక్రమం అర్చకులు ఎల్లాప్రగడ నాగేశ్వరరావు శర్మ,భాను ప్రకాష్ శర్మ లు,కమిటీ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి కన్నాయి గూడెం ,చుట్టూ ప్రక్కల గ్రామాల ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు 20 జంటలుగా కూర్చొని, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అర్చకులు వాసవీ మాత యొక్క విశిష్టత ను తెలియ చేశారు. ఆర్యవైశ్య కుల దేవత అయిన వాసవీ జయంతి కార్యక్రమం మండు వేసవిలో రావడం, అత్యంత భక్తి శ్రద్ధలతో ముందు పడి కుటుంబాలు ఐక్యతతో కార్యక్రమంలో పాల్గొనడం వలన ఆశీస్సులు పొందగలం అని ఆర్యవైశ్య కుటుంబ సభ్యుల విశ్వాసం, నమ్మకం. అనంతరం విచ్చేసిన భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.వైశ్య కుటుంబ సభ్యులకు అయ్యప్ప దేవాలయం చైర్మన్ బోలుసాని గౌరీ శంకర్ కవిత దంపతులు అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షుడు బచ్చు సతీష్, ప్రధాన కార్యదర్శి గంజి.రమేష్, కోశాధికారి గుంత రమేష్,ఉపాధ్యక్షుడు చందు, పెద్దలు స్వామి, సత్యనారాయణ, మాధవ్,శ్రీనివాస్, నాగేశ్వరరావు తోపాటు సభ్యులు శేఖర్, సందీప్, సాంబశివరావు, రాజు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.



# తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

### నష్టపోయిన రైతులకు పంట నష్టం చెల్లించాలి

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



వర్ధన్నపేట మే 7 మేజర్ న్యూస్ సూర్య: తడిసిన ప్రతి గింజలు ప్రభుత్వం కొనుగోలు చేసి నష్టపోయిన రైతులకు పంట నష్టం చెల్లించాలని రాష్ట్ర మాజీమంత్రి ఎర్రబల్లి దయాకర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని రైతులు కార్యకర్తలతో కలిసి దయాకర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ కూడా ధాన్యం కొనగోలు చేయడం లేదన్నారు. రోజుల తరబడి ధాన్యం కొనుగోలు కోసం ఎదురుచూ రైతులు దయనీయ పరిస్థితిలో ఉన్నారనీ రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతు వారి ప్రాణాల మీదకు తెచ్చిందన్నారు. సాగు నీళ్ల అందించడంలో వైఫల్యం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో వైఫల్యం, కాంటాలు పెట్టడంలో వైఫల్యం, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో వైఫల్యం, బడాయిగా చెప్పిన బోనస్ అందజేయడంలో ఘోర వైఫల్యం చెందిందని విమర్శించారు. ఈదురుగాలులు, అకాల వర్షాలతో రైతులు దినదిన గండంగా గడుపుతుంటే ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందనీ ఎద్దేవా చేశారు. ఒక వైపు ప్రభుత్వ నిర్లక్ష్యం మరోవైపు అకాల వర్షాలతో రైతులకు కన్నీళ్లే మిగులుతున్నాయనీ రేవంత్ రెడ్డి దేవుల మీద ఒట్టు పెట్టి మాట తప్పినందుకేనేమో ప్రకృతి పగ పట్టినట్టుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గ్రామగ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఏ ఒక్క రైతూ నష్టపోకుండా ప్రతి రైతుకూ మద్దతు ధర అందేలా చర్యలు చేపట్టారని తెలిపారు. పంట కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసిన తర్వా కేసీఆర్ కి దక్కుతుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధాన్యం అమ్మిన డబ్బులు 10 రోజులు దాటుతున్నా రైతులకు చెల్లించడం లేదన్నారు. ధాన్యం డబ్బులు 48 గంటల్లోనే



చెల్లించాలని వ్యవసాయ శాఖ మంత్రి చెప్పిన మాటలు ఉత్త మాటలే అయ్యాయి అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, నిర్వాహకుల అలసత్వం ఫలితంగా అన్నదాతలు అరిగోస పడుతున్నారనీ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి వారాల కొద్దీ వేచి చూసినా కాంటాలు కావడం విమర్శించారు. టార్పాలిన్ కవర్లు ఇవ్వకపోవడంతో, అకాల వర్షాలకు ధాన్యం తడిసి ముద్దవుతున్నదనీ వివిధ కారణాలు చెప్పి 5కిలోల దాకా తరుగు తీస్తుండటం రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నరని మండిపడ్డారు.ప్రభుత్వం రైతులకు రైతుబంధు ఇవ్వలేదు నాణ్యమైన కరెంటు ఇవ్వలేదు నీళ్లు ఇవ్వలేదు పండిన పంటను కూడా కొనడం లేదనీ పెద్దవ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం సహా, రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నా పాలకుల్లో మాత్రం ఎలాంటి చలనం లేదనీ విమర్శించారు. బోనస్ ఇస్తామని ప్రకటించారు తప్ప ఆచరణ లేదనీ బోనస్ పెద్ద బోగస్ అయ్యిందన్నారు.ఈ సీజన్ ఇప్పటి వరకు 25లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ఇందులో 10.32 లక్షల టన్నుల సన్నాలు, 14.11 లక్షల టన్నుల దొడ్డు వడ్లు ఉన్నాయి.దీని విలువ రూ.515.82 కోట్లు కాగా, ఇప్పటి వరకు చెల్లించింది సున్నాఅంటే బోనస్ ను సున్నా చేసారని అన్నారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా పంట నష్టం జరిగిందనీ రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో వెంటనే పంట నష్టం అంచనా వేయాలన్నారు. నష్ట పోయిన రైతులకు పంట నష్టం చెల్లించాలి, తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి, ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను సజావుగా నిర్వహించాల చర్యలు తీసుకోవాలని కొన్న పంట డబ్బులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేసి పెండింగ్ లో ఉన్న రూ.500 కోట్లకు పైగా పంట బోనస్ ను తక్షణం విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుల కుమారస్వామి, జిల్లా నాయకులు సిల్వర్ కుమారస్వామి, పట్టణ అధ్యక్షుడు గోధుమల మధు, రైతులు తదితరులు ఉన్నారు.

# టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు

కన్నాయిగూడెం, మే 07(మేజర్ న్యూస్ సూర్య): టీఆర్ఎస్వీ ములుగు జిల్లా నాయకుడు దుర్గం రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి దాదాపు వివిధ గ్రామాల నుండి చాలామంది వృద్ధులు పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో ఉచిత వైద్య శిబిరానికి వచ్చి తమ తమ ఆరోగ్య పరిస్థితులను డాక్టర్లకు వివరించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో బిపి షుగర్ వివిధ రకాల టెస్టులు చేయడం జరిగింది. అలాగే వివిధ రకాల అనారోగ్య బాధితులకు వారి వారి తగిన మందులను డాక్టర్లు ఉచితంగా ఇవ్వడం జరిగింది..అదేవిధంగా వాళ్లకు కళ్ళు చెక్ అప్ చేయడం జరిగింది మరియు పేషెంట్స్ కి మందులు ఇవ్వడం జరిగింది మరియు షుగర్, ఈసీజీ, , అనేక వ్యాధులకు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు బుట్టాయిగూడెం మాజీ సర్పంచ్ కావేరి పద్మ చిన్ని కృష్ణ , కావేరి





నర్సింగరావు, కుమ్మరి నర్సింగరావు, నాగార్జున ,రామారావు, నర్సింగరావు, రాజు, బైరేష్ తదితరులు పాల్గొన్నారు



# కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలి



## ధాన్యం కొనుగోళ్లలో మరింత వేగం పెంచాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**జిల్లాలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై**

**వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష**

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 07, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో ఐకెపి, పిఏసిఎస్ ల ద్వారా చేపడుతున్న ధాన్యం కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఐకెపి, పీఏసీఎస్ ల ఆధ్వర్యంలో జిల్లాలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన అంశాలపై పౌర సరఫరాలు, డీఆర్డీఏ, సహకార, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో ఇప్పటివరకు చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సరిపోను గన్నీ బ్యాగులు, ట్రాన్స్పోర్ట్ ఇబ్బందులు ఏవైనా ఉన్నాయా, ఎక్కడైనా ధాన్యం తడిసిందా, టార్పాలిన్లు సరిపోను ఉన్నాయా, ధాన్యం అమ్మిన రైతులకు సకాలంలో పేమెంట్ జరుగుతుందా అని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఆయా అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రానున్న రోజుల్లో ఎంత ధాన్యం రానుందో అధికారులు అంచనా తీసుకో వాలన్నారు. ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే కేటాయించిన మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యం తరలింపులో రవాణా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడవకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా ఎప్పటికప్పుడు సూచనలు చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి అనురాధ, డీపీఎం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదాన్ని అంత మోందించడమే భారత లక్ష్యం

**భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ దేశానికి గర్వకారణం**

**తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్**

**జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్**



తొర్రూర్ మే 7 మేజర్ న్యూస్ (సూర్య) : సీమాంతర ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని, భారత్ చేపట్టిన ఆపరేషన్స్ సింధూర్ దేశానికే గర్వకారణమనితెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్(టీజెఏ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ అన్నారు. పాకిస్తాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రవాదాన్ని రూపుమాపే విధంగా లష్కర్ ఏ తోయిబా ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుని భారత సైనికులు చేపట్టిన ఆపరేషన్స్ సింధూర్ ను ఆయన సంపూర్ణంగా అభినందించారు. భారత బలగాల త్యాగాన్ని ప్రశంసించారు. ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిన సైనికులకు సెల్యూట్ చేస్తున్నామని తెలిపారు. ముష్కరుల చర్యలకు ఇది తగిన గుణపాఠం అని ఇంతటితో ఆగిపోకుండా భారత్, మరెన్నో ఆపరేషన్, పాకిస్తాన్ ఉగ్రవాదులపై నిర్వహించి, ఉగ్రవాద ప్రేరేపిత పాకిస్తాన్ కు గుణపాఠం నేర్పించాలని అన్నారు. దేశ ప్రజలు ఇంకా ప్రపంచంలోని అనేక మెజార్టీ దేశాలు భారత్ నిర్ణయం వెంట మద్దతుగా నిలిచాయని ఆపరేషన్ సింధూర్ పరిపూర్ణంగా విజయం సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. యుద్ధం అనివార్యమైనప్పుడు కచ్చితంగ భారత్ యుద్ధ నీతితోనే పాకిస్తాన్ దేశానికి సమాధానం చెబుతుందని తెలిపారు.

**రైతుల యొక్క వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలి**

**టార్పాలిన్లు,గన్ని సంచులు,సౌకర్యాలను సిద్ధంగా ఉంచాలి**

**వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పలు సూచనలు చేసిన**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



నర్సింహులపేట,మే07 సూర్య మేజర్ న్యూస్: కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం మండలంలోని వంతడుపుల స్టేజి వద్ద ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు లేకుండా వేగం పెంచి తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు.కొనుగోలు చేసిన



రైతుల యొక్క వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసి వెంటనే డబ్బులు పడే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వాతావరణ పరిస్థితి కారణంగా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్లు,గన్ని సంచులు సిద్ధంగా ఉంచాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం సూచించిన విధంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు.రవాణా చేసే సందర్భంలో లారీలు,హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలని ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిన్నెర యాదయ్య, డిప్యూటీ తహశీల్దార్ సుధాకర్ నాయక్,ఐకెపి సీసీలు భీముడు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినీ విద్యార్థులు పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ అర్బన్, మే 07, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థినీ విద్యార్థులు పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఎస్ఎస్సీ - 2025లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విజయోస్తు సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఎస్ఎస్సీ 2025 పది ఫలితాల్లో రాష్ట్రంలోనే జనగామ జిల్లా మూడవ స్థానంలో నిలవటం ఎంతో గర్వకారణమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. జిల్లాలోని 129 పాఠశాలలు వంద శాతం ఉత్తమ ఫలితాలు సాధించి, జిల్లాను అగ్రభాగాన నిలబెట్టారని వివరించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు, మండలాల నోడల్ అధికారులు విద్యార్థినీ విద్యార్థులను ఎంతగానో ప్రోత్సహించి, వారు ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా కృషి చేసి, కీలక పాత్ర పోషించారని తెలిపారు. స్మార్ట్ లెర్నింగ్ మెటీరియల్ విద్యార్థులకు ఎంతగానో దోహదపడిందని, ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని, ప్రతి విద్యార్థిని ముందుకు తీసుకువెళ్లే బాధ్యత కూడా హెడ్ మాస్టర్ లకు ఉందని, పదో తరగతి తర్వాత విద్యార్థులు ఏ రంగాన్ని ఎంచుకోవాలని తికమక పడుతుంటారని ఆ సమయంలో తమ ఆర్థిక స్థోమత, ఏ రంగంపై గల ఆసక్తి, డిమాండ్ వంటి వాటిని దృష్టిలో ఉంచుకొని జీవన ప్రగతిలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థినీ విద్యార్థులు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అదే విధంగా తల్లిదండ్రులు విద్యార్థినులను ఉన్నత చదువులు చదివించాలని కోరారు. పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను జిల్లా యంత్రాంగం తరపున ఎంతగానో అభినందించారు. అనంతరం జిల్లా రైస్ మిలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారిచే పది ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన 23మంది విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లిదండ్రులతో పాటు సైకిల్ లను బహుమతు లుగా అందజేశారు. అలాగే 129మంది పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రశంసాపత్రాలు అందించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన పలువురు పాఠశాలల ఎంఈఓలు, అదే విధంగా ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులైన పలువురు విద్యార్థినీ విద్యార్థులు తమ సందేశాలతో హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో డీఈఓ భోజన్న, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, ఎస్సీ సంక్షేమ అధికారి విక్రమ్, డీఐఈఓ జితేందర్ రెడ్డి, జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్ది వెంకట నారాయణ గౌడ్, అన్ని మండలాల ఎంఈఓలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు, సంబంధిత సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# విత్తన, ఎరువులు, పురుగు మందుల విక్రయాలకు వరంగల్ కు ఉన్న మంచి పేరును డీలర్లు కొనసాగించాలి



## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి సీడ్, ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ డీలర్స్, వివిధ కంపెనీల ప్రతినిధులతో సమావేశం

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 07, మేజర్ న్యూస్ సూర్య: నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు నివారణ మందుల అమ్మకాలలో వరంగల్ జిల్లాకు మంచి పేరు ఉందని, ఇదే విధానంలో విత్తన, ఎరువులు, పెస్టిసైడ్స్ డీలర్లు ముందుకు సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి సీడ్, ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్ డీలర్స్, వివిధ కంపెనీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నాణ్యమైన విత్తనాలు, ఎరువుల విక్రయాలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించి నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించినట్లయితే చట్ట ప్రకారం డీలర్లపై తీసుకునే కఠిన చర్యలు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విత్తన, ఎరువుల డీలర్లు దుకాణదారులకు వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ సీడ్స్, ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ విక్రయాలకు సంబంధించి వరంగల్ కు ఒక నమ్మకం ఉందని ఆ నమ్మకాన్ని కొనసాగించాలని అన్నారు. చుట్టు పక్కల జిల్లాల నుంచి రైతులు ఇక్కడికి వచ్చి తీసుకెళ్తుంటారని అన్నారు. రైతులు కొనుగోలు చేసిన దానికి బిల్లులు తప్పనిసరిగా డీలర్లు ఇవ్వాలన్నారు. డీలర్లు తమ దుకాణాల ద్వారా చేపట్టే విత్తన, ఎరువులు, పురుగు మందుల క్రయవిక్రయాలకు సంబంధించి రికార్డుల నిర్వహణ ఎప్పటికప్పుడు చేయాలన్నారు. అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు సంబంధిత రికార్డు లను చూపించాల్సి ఉంటుందన్నారు. నకిలీ విత్తన, ఎరువులు, పురుగు మందుల గురించి ఏదైనా సమాచారం వస్తే వెంటనే టాస్కోఫోర్స్ కమిటీ అధికారులకు అందించాలని తెలిపారు. ఒక్క రైతు కూడా నష్టం రావొద్దన్నారు. సీజన్ లో ఎక్కడ కూడా విత్తన ఎరువులు పురుగు మందులకు కొరత, ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని డీలర్లకు తెలియజేశారు. పలువురు డీలర్లకు ఇ-పాస్ మిషన్ల ను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, ఏసీపీలు దేవేందర్ రెడ్డి, సతీష్ బాబు, ఇతర అధికారులు, సీడ్, పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్స్ డీలర్లు, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టరేట్ లో చలివేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే ,07, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య బుధవారం ప్రారంభించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వేసవికాలం దృష్ట్యా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ఇతర అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత్ మెరుపు దాడి...

## ఆపరేషన్ సింధూర్

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, మే 07, మేజర్ న్యూస్: పహల్గాం ఘాతుకానికి పాల్పడిన పాక్ కు భారత్ ఆపరేషన్ సిందూర్ తో గట్టి షాక్ ఇచ్చింది. అర్ధరాత్రి మిసైల్ దాడులతో పాక్ భూభాగంలోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. ఉగ్రవాద స్థావరాలపై భారత రక్షణ దాడులు నిర్వహించాయన్న వార్తల నేపథ్యంలో ఉమ్మడి జిల్లా వాసులు నేతలు హర్షం వ్యక్తం చేశారు .ఈ చర్యను స్వాగతిస్తూ భారత్ సత్తాను చాటారని ప్రశంసించారు. ఈ దాడులను పహాల్గం ఉగ్రదాడికి సరైన ప్రతికారమని అభిప్రాయపడ్డారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అందరి నోటా జైహింద్ నినాదాలు మారు మ్రోగాయి ఆపరేషన్ సిందూర్ ను ఉమ్మడి జిల్లా వాసులు నేతలు స్వాగతించారు.

# ధాన్యం కొనుగోళ్లు,కేంద్రాల నిర్వహణ రవాణాలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 7,మేజర్ న్యూస్ (సూర్య): ధాన్యం కొనుగోళ్లు, కేంద్రాల నిర్వహణ, రవాణాలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మాచారి, సంబంధిత అధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు, కేంద్రాల నిర్వహణ, రవాణా తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ ప్రాథమిక సహకార శాఖ, ఐకెపి, గిరిజన కార్పొరేషన్, హార్టికల్చర్ తదితర శాఖల ద్వారా నిర్వహించబడే ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలలో ప్రభుత్వ నాంస్ ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు, అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలు రైతుల ఖాతా వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు





పడేవిధంగా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్యం అన్ని కేంద్రాలలో టార్పాలిన్స్ , అందుబాటులో ఉంచుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సూచించారు, రవాణా చేయు సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు, డిమాండ్ కు అనుకూలంగా లారీలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు,ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బంది, కాంట్రాక్టర్స్ లపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు, అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో కేంద్రాల నిర్వహణ చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, డివిహెచ్ఓ మరియన్న , తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి అంబేద్కర్ యూత్ ఆర్థిక సాయం



రేగొండ,మే 07, మేజర్ న్యూస్ (సూర్య) : భాగిర్తిపేట గ్రామానికి చెందిన పేదింటి ఆడబిడ్డ పెళ్లికి అంబేద్కర్ యూత్ సభ్యులు ఆర్థిక సాయం అందించారు. గ్రామంలో పేద కుటుంబానికి చెందిన కీ.శే.దాసరి రాజయ్య చిన్న కుమార్తె వివాహం బుధవారం జరుగగా అంబేద్కర్ యూత్ సభ్యులు మేము సైతం మీకు తోడుగా ఉన్నామని ఆ కుటుంబానికి భరోసా ఇస్తూ ఆర్థిక సాయం చేసినట్లు యూత్ సభ్యులు తెలిపారు. అంతేగాక పెళ్లి కార్యక్రమాల్లో దగ్గరుండి అన్నీ పనుల్లో తోడుగా నిలిచారు. పేదవాళ్లకు చేసే సహాయ కార్యక్రమాలు ఈ విధంగానే నిరంతరం కొనసాగిస్తామని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ సభ్యుల సహాయ సహకారాలకు అమ్మాయి కుటుంబ సభ్యులు, భాగిర్తిపేట గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొక్క కిరణ్, విద్యాసాగర్, టోనీ, రాకేష్, జక్కీ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మావోయిస్టు పార్టీ సభ్యుల లొంగుబాటు




ములుగు, సూర్య ప్రతినిధి మే 7 (మేజర్ న్యూస్) : నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఐదుగురు సభ్యులు బుధవారం ములుగు ఎస్పీ శబరీష్ ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా ఎస్పీ శబరీష్ లొంగిపోయిన సభ్యుల వివరాలను మీడియాకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లా పోలీసుల సమక్షంలో అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులను తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం కోసం జిల్లాలో నిర్వహిస్తున్న పోరు కన్నా ఊరు మిన్న.. మన ఊరికి తిరిగి రండి వంటి అనేక ఆదివాసీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. లొంగిపోయిన నిషేదిత మావోయిస్టు సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయల గురించి తెలుసుకుని హింసాత్మక నక్సలిజం మార్గాన్ని వదిలి కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని చేపట్టిన కార్యక్రమాలతో వివిధ హోదాలో పనిచేయుచున్న సిపిఐ మావోయిస్టు కోమటిపల్లి ఆర్పీసీకి చెందిన ఐదుగురు సభ్యులు బుధవారం లొంగిపోయినట్లు ఎస్పీ తెలిపారు. లొంగిపోయిన వారిలో కోమటిపల్లి ఆర్పీసి సభ్యుడు మడావి భీమా, కోమటిపల్లి ఆర్పీసి జంగిల్ శాఖ సభ్యుడు మడావి కోస, కోమటిపల్లి ఆర్పీసి డీకెఎంఎస్ సభ్యుడు మడివి భీమా, కోమటిపల్లి అర్పీసి సభ్యుడు వంజం ఊర, కోమటిపల్లి ఆర్పీసి చైతన్య నాట్యమండలి సభ్యురాలు వంజం హుంగి ఉన్నారు. లొంగిపోయినటువంటి మావోయిస్టు పార్టీ సభ్యులు గతంలో అగ్రనాయకుల ఆదేశాల మేరకు చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో అనేక పలు నేరపూరిత సంఘటనలలో పాల్గొన్నారని, జనవరి, 2025 నుండి నేటివరకు వివిధస్థాయిలలో పని చేస్తున్న నిషేధిత సిపిఐ మావోయిస్టులు పార్టీలో వివిధ స్థాయిలో పనిచేస్తూ ఇప్పటి వరకు 47 మంది స్వచ్ఛందంగా పోలీసుల ఎదుట లొంగిపోయారని ఎస్పీ వివరించారు. భారత దేశంలోనే అత్యుత్తమమైన సరెండర్ పాలసీని తెలంగాణా రాష్ట్రంలో అమలుచేయడం జరుగుతున్నదని, అందులో భాగంగా లొంగిపోయిన నక్సలైట్లకు పునరావాసంలో భాగంగా వారిపై ప్రకటించిన రివార్డు డబ్బులను లొంగిపోయిన 24 గంటలలోపు వారి బ్యాంక్ అకౌంట్ లో డీడీ రూపంలో అందచేయడం జరుగుతున్నదని, వారికి ఆరోగ్యపరంగా సమస్యలున్నట్లైతే, తగు వైద్య చికిత్స చేయించి, నయం చేయించడం జరుగుతున్నదని తెలిపారు. ప్రభుత్వం నుండి సహాయం, తోడ్పాటును అందచేసి, పునరావాసం కల్పించడం జరుగుతున్నదన్నారు. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు కాలం చెల్లిన సిద్ధాంతాలను వదిలి జనజీవన స్రవంతిలో కలిసి కుటుంబంతో సుఖంగా జీవనం కొనసాగించాలని ఎస్పీ కోరారు. ఈ సందర్భంగా లొంగిపోయిన సభ్యులకు ఎస్పీ ఒక్కొక్కరికి 25 వేల రూపాయలను తక్షణ సహాయం కింద అందజేశారు.



# వరి పంట కొనుగోలు సెంటర్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ

వరంగల్ మే 06 మేజర్ న్యూస్ (సూర్య): ఆరుగాలం కష్టపడి పండించిన పంట ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అమ్ముకుందామని కొనుగోలు సెంటర్లకు రైతులు ధాన్యాన్ని తీసుకువెళ్తే అనేక రకాలుగా ఇబ్బందులకు సెంటర్ వాళ్లు, కొంతమంది సెంటర్ అధికారులు రైతులకు ఇబ్బంది కలిగించడం జరుగుతుంది అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ తెలిపారు.తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదను కలిసి మెమొరండం అందచేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను కొన్నిటిని పరిశీలించగా రైతులు పెద్ద ఎత్తున యాసింగి వరి సాగును చేయడం జరిగిందని,ఇట్టి పంటను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అమ్ముకోవడానికి సెంటర్ కు తీసుకొస్తే సెంటర్ కొనుగోలుదారులు,కొంతమంది అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపారు.సెంటర్లో సరైన సౌకర్యాలు రైతులకు కల్పించక పోవడం అకాల వర్షంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు.సమస్యను ఆయా సెంటర్లో తెలంగాణ రైతు సంఘం కమిటీ తరపున పర్యవేక్షించినట్లు తెలిపారు.రైతుల పంటను కుప్ప పోసుకోవడానికి సరైన సౌకర్యాలు లేకపోవడం.పంటను సెంటర్ కు తీసుకొచ్చిన తర్వాత సుమారుగా 10 రోజుల పాటు కాంటాలు కాక ఇబ్బందులు పడుతున్నారని,అకాల వర్షం కురుస్తున్న క్రమంలో పంట తడవకుండా తాడిపత్రిలు సెంటర్ వాళ్లు సమకూర్చడం లేదని అన్నారు.బస్తాలు కాంటాలు వేసిన తర్వాత మిల్లుకు తరలించేదాకా రైతు బాధ్యతనని బస్తాలు మిల్లులో దిగుమతి అయ్యేంతవరకు తక్పట్టి ఇవ్వడం లేదన్నారు.ఈ రకంగా సెంటర్ల లోని రైతులకు ఇబ్బంది కలిగించడం జరుగుతుందని,దీనివలన రైతులు గ్రామాల్లోని ప్రైవేటు వ్యాపారస్తులకు తక్కువ ధరకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు.ఒక క్వింటాల్ కు రూ.800 రైతులు నష్టపోయే పరిస్థితి ఉంటుందన్నారు.వెంటనే సెంటర్ యజమాన్యానికి ఇట్టి విషయాలను చెప్పి రైతులను ఇబ్బంది పెట్టకుండా కాంటాలు వేసి రైతులను పంపించాలని తెలంగాణ రైతు సంఘం పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, జెండా అంబయ్య,సిరుల రవీందర్,జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

### వైభవంగా సాగిన సామూహిక కుంకుమ పూజలు

నెక్కొండ మే 7: నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కొలువుదీరిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. వైశాఖ శుద్ధ దశమి వాసవి అమ్మవారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నెక్కొండ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో విశేష పూజా కార్యక్రమాలు ఏటేటా నిర్వహిస్తుండడం విశేషం. దీనిలో భాగంగా బుధవారం ఉదయం ఆలయంలోని అమ్మవారి మూలవిరాట్టుకు పంచామృత అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలోని కళ్యాణ మండపంలో అమ్మవారికి విశేష కుంకుమ పూజలు జరిపారు. ఆలయ అర్చకులు బివియన్ శాస్త్రి ఆధ్వర్యంలో అర్చకులు గోపాలకృష్ణమూర్తి శర్మ, వేద జ్యోతిష పండితులు శ్రావన్ శాస్త్రి పర్యవేక్షణలో పూజలు సాగాయి. గణపతి పూజ గౌరీ పూజ కుంకుమ పూజ చేసి అమ్మవారికి హారతి నైవేద్యం సమర్పించారు. వేద పండితుల ఆశీర్వచన అనంతరం పూజల్లో పాల్గొన్న భక్తులు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. అమ్మవారికి ఒడి బియ్యం,









నూతన వస్త్రాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ఆర్యవైశ్య సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు గుంటుపల్లి ప్రభాకర్ రావు, వాసవి జయంతి ఆర్యవైశ్య సంఘ పట్టణ కమిటీ ప్రతినిధులు దొడ్డ విజయ్, నగేష్, మాజీ సొసైటీ చైర్మన్ లు మారం రాము, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి , భూపతి వీరన్న, నంగునూరు శివయ్య,గందే రాజు, చారుకొండ నరేష్, కన్నె గుండ్ల అశోక్ , గుమ్మడవెల్లి లక్ష్మీనారాయణ, రాయిడి లక్ష్మయ్య, బొల్లం పూర్ణ చందర్, శివ,పాలకుర్తి వెంకటేశ్వర్లు, లింగమూర్తి, కొత్తపల్లి రాజు, గన్ను కృష్ణ,కర్నాటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

## చిన్నపిల్లలకు టీకాలు తప్పనిసరి

### ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం సూపర్వైజర్ సుజాత



నర్సింహులపేట,మే07 సూర్య మేజర్ న్యూస్: చిన్న పిల్లలకు టీకాలు తప్పనిసరి వేయించాలని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం సూపర్వైజర్ సుజాత అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ఉప కేంద్రంలో గర్భిణీలకు,చిన్న పిల్లలకు టీకాలను అందించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు చైతన్య ఆదేశాల మేరకు ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించినట్లు తెలిపారు.పోషకాహారం,వడదెబ్బ తీవ్రత గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్ ఎల్ హెచ్ పి అన్వేష్, ఏఎన్ఎంలు ప్రసన్నకుమారి, కృష్ణవేణి, ఆశాలు జ్యోతి,వెంకటలక్ష్మి ,సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు

వెంకటాపురం నూగూరు మే 7 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోన ఆర్యవైశ్య కులదేవత ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలను ఆర్యవైశ్యులు బుధవారం ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణం లో అమ్మవారి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద పండితులు అవసరాల రామశర్మ ఆధ్వర్యంలో విగ్నేశ్వరా పూజ తదితర ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి కుంకుమ పూజలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు వేల్పురి వీరభద్రం వేల్పూరి గోపాలకృష్ణ వేల్పురి లక్ష్మీనారాయణ వాజేడు తహసీల్దార్ శ్రీనివాస్ దంపతులు సోమా సత్యనారాయణ ఎల్లంకి శ్రీనివాసరావు కలకోట సంతోష్ కుమార్ బచ్చు సత్యనారాయణ అనంతుల జయ నలుగురి సుధాకర్ సోమ శేఖర్ బచ్చు నాగారాజు ఆర్య వైస్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం, అన్న దానం



ఏటూరునాగారం, మే 07 (మేజర్ న్యూస్ సూర్య): ఏటూరునాగారం మండల కేంద్రం లోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో బుధవారం ఆరాదన, అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బుధవారం రోజు వీర బ్రహ్మేంద్రస్వామి యొక్క కాలజ్ఞానం వివరించారు. పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.తీర్థ ప్రసాద వినియోగం, అనంతరం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమంలో గాదె శంకరాచారి, కందుకూరు సుధాకర్ మనోహర్ రమేష్,ఉమేష్,లింగాచారి, నరేష్,సుధాకర్ తో పాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి ఎంగిలి మెతుకులకు ఆశపడి మా ఎమ్మెల్యేను విమర్శిస్తే ఖబర్దార్

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్

తొర్రూర్ మే 7 మేజర్ న్యూస్ (సూర్య) : ఎర్రబెల్లి దయాకర్ రావు వేసే ఎంగిలి మెతుకులకు ఆశపడి మా ఎమ్మెల్యే యశస్విని రెడ్డినీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని విమర్శిస్తే ఖబర్దార్ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్వి రెడ్డిని విమర్శించే ముందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆత్మ విమర్శన చేసుకోవాలని ఆయన హితవు పలికారు. ఎర్రబెల్లి 15 ఏళ్ల పాలనలో పాలకుర్తి నియోజకవర్గానికి వరగబెట్టింది ఏం లేదని, ఆయన, నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని ఆయన పేర్కొన్నారు. గత కొంతకాలంగా నియోజకవర్గ ప్రజలను, మసిబూసి మారేడు కాయ చేసి, రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా, పనిచేసి పాలకుర్తి నియోజకవర్గాన్ని ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా దోపిడికి గురిచేసి, దోచుకొని దాచుకున్నాడు తప్ప, మరి ఇంకోటి ఏమీ లేదు అన్నారు. ఎర్రబెల్లి అభివృద్ధి అంటే కాంట్రాక్టు కమిషన్ వచ్చే పనులకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చి, విద్య వైద్యం ఉపాధిని బ్రష్టు పట్టించాడని, ఆయన తెలిపారు. ఇలాంటి వ్యక్తికి, చెంచాగిరి చేసే, ఎర్రబెల్లి ఎంగిలి మెతుకుల బువ్వ తినే, ఓ వ్యక్తి, తనంత గొప్ప నాయకుడే పాలకుర్తి నియోజకవర్గం లో లేడు అనే విధంగా, మీడియాల ముందు మాట్లాడుతూ, నేను లీడర్ ని అయిపోతున్నానని భ్రమలో పడిపోవడం సిగ్గుచేటు అన్నారు. వెనకటికి ఒక సామెత చెప్పినట్టు ఇంట్లో గెలవని, వాడు రచన గెలుస్తాం అన్నట్టు మాట్లాడడం, ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అధికారం ఉన్నంతసేపు, ఆవగింజంత పనిచేయనోడు,' దొంగే దొంగ అన్న చందంగా, 'అభివృద్ధి మంత్రం జపించడం ఎంతవరకు సమంజసం అన్నారు. తొర్రూరు మండల, ప్రజల ఓట్లతో గద్దె ఎక్కి, ఏ ఒక్క ఊరికి కూడా, చిన్న పనిని కూడా చేసి చూపనోడు, అవ్వకు బువ్వ పెట్టలేనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేపిస్తానన్న చందంగా






ప్రగల్భాలు పలకడం సరికాదన్నారు. పదిహేనేళ్లుగా పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు చదువు లేని వారిని సంస్కారం తెలియనోడిని ఈ ప్రాంతానికి సంబంధం లేని వాడిని, అధికారంలో కూర్చొబెడితే, శివుడి వరం పొందిన బస్మాసురుడు తిరిగి శివుడి నెత్తినె చేయి పెట్టబోయిన చందంగా, ఈ ప్రాంత ప్రజల్ని, వంచించిన ఎర్రబెల్లి, నీకు నీ అనుచరులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. . సోషల్ మీడియాలో మా నాయకురాళ్లపై ఓ మహిళలనే గౌరవం కూడా లేకుండా,తప్పుడు ప్రచారం తప్పుడు పోస్టులు పెడుతుంటే మీ మౌనంగా ఉన్నామని అనుకుంటే, అది అనైతికమని, మా సహనాన్ని పరీక్షిస్తే, మీ రాజకీయమనగడే ప్రశ్నార్ధకం అయితదని, గుర్తుంచుకుంటే బాగుంటది అన్నారు. గత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, ప్రభుత్వ పాఠశాలలో తప్ప 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కటి కూడా కొత్త కళాశాల కొత్త పాఠశాల గాని, కొత్త హాస్పిటల్ గాని నిర్మించిన దాఖలాలు లేవన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు అభివృద్ధి పాలకుర్తిలో 'మేడిపండు లాగా, ప్రజల యొక్క బతుకులు రాచపండు లాగా', మార్చిన దౌర్భాగ్యుడు ఎర్రబెల్లి అన్నారు. 2016లో తొర్రూరు డివిజన్ కేంద్రంగా ఏర్పడితే, అంతకు ముందుగానే ఆర్ అండ్ బి ఆఫీస్ తొర్రూర్ లో ఉండగా, దాన్ని పాలకుర్తికి పంపిన వ్యక్తి, డివిజన్ కేంద్రానికి రావాల్సిన ఆఫీసులు, ఫైర్ స్టేషన్, ఎస్ టి ఓ, సబ్ రిజిస్టర్ కార్యాలయాలను రాకుండా చేసిన ఘనుడు ఎర్రబెల్లి, ఇలాంటి వ్యక్తి పాలకుర్తిలో, పగటివేషగానిలాగా, పూటకు ఒక్క మాట, మాట్లాడుకుంటూ పాలకుర్తి ప్రజల్ని పక్కదారి పట్టించాలని చూస్తున్నాడని ఆయన అన్నారు. టక్కు టమారా గజకర్ణ గోకర్ణ విద్యలు పాలకుర్తిలో చెల్లవు అనే సంగతి గుర్తుంచుకుంటే బాగుంటదని ఆయన ఆయన తెలిపారు. దానిలో భాగంగానే అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ధి చెప్పి పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ను బొందపెట్టిన ఎర్రబెల్లి తీరు మారకపోవడం ఈ ప్రాంత ప్రజల దౌర్భాగ్యం అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతుందని ఆలోచనతో, ఎర్రబెల్లికి పాలకుర్తి నియోజకవర్గం లో బి ఆర్ఎస్ పార్టీ కి నియోజకవర్గంపై దింపుడు కల్లం ఆశలు ఉన్నాయని, ఆ భావనతోనే, ఎర్రబెల్లి పాటగాళ్లు ఆటగాళ్లు, దగా కోరులంతా, 15 ఏళ్ల అభివృద్ధిని పట్టించుకోనోళ్లు, దయ్యాలు వేదాలు వల్లించిన చందంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. పదేళ్లుగా ఒక్క గ్రామంలో కూడా ఒక్క పేదోడికి కూడా ఒక ఇల్లు కట్టించకుండా, ఒక రేషన్ కార్డు కూడా మంజూరు చేయకుండా, పాలకుర్తి అభివృద్ధి చెందిందని, చెప్పడం, విశేషం అన్నారు. నియోజకవర్గంలో అధికారం ఉన్నంతసేపు, అభివృద్ధి అనేది శంకుస్థాపన రాళ్ళకే నెత్తి గుద్దుకునే విధంగా, మార్చి ఏ ఒక్క పనిని కూడా పూర్తి చేయలేదని, ప్రజలకు తెలియదా, మీరు మీడియాల ముందు మాట్లాడే మాటలు, ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో, మీ రాజకీయాలను బీ ఆర్ఎస్ పార్టీని పాలకుర్తిలో బొంద పెట్టడం ఖాయమన్నారు. మా ప్రభుత్వం పై గాని మా నాయకురాలపై గాని మాపై గాని, మాటల దాడి చేస్తే, దాడికి ప్రతి దాడి ఉంటదని హెచ్చరించారు. మీరు నిజమైన నాయకులైతే మీ అభివృద్ధి పనులపై ఈ ప్రాంత ప్రజలకు తెలిసే విధంగా బహిరంగ శ్వేత పత్రం విడుదల చేయాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, తొర్రూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, మాజీ వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, చాపల బాబు రెడ్డి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్, వెంకటాచారి, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు, ప్రశాంతి, కాంగ్రెస్ పార్టీ 12వ వార్డు ఇన్చార్జి అల్వాల సోమయ్య , యువజననాయకులు గద్దల పరుశురాం , నడిగడ్డ మధు, చెవిటి సధాకర్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం





## భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు

వెంకటాపురం నూగూరు మే 7 సూర్యా మెజర్ న్యూస్ : భద్రాచలం నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు.బుధవారం వాజేడు, వెంకటాపురం మండలాలలో జరిగిన పలు కార్యక్రమాలలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలోని గ్రామాల నిరుపేద ప్రజలకు అదనంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. తన నియోజకవర్గం పరిధిలోని వాజేడు, వెంకటాపురం మండలాలలోని అన్ని గ్రామాలలో అన్ని వర్గాల నిరుపేద ప్రజలు ఉన్నారని వారందరికీ దశలవారీగా ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పేదవారి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన నిరుపేదల అందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. తాను ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులను త్వరత గతిన పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నదని అన్నారు. వాజేడు మండలంలోని టేకులగూడెం గ్రామంలో 106 ఇల్లు మంజూరు కాగా 62 ఇండ్లు గ్రౌండ్ లెవెల్ లో ఉన్నాయని 15 ఇండ్లు గ్రౌండ్ ఇండ్లు నిర్మాణం పూర్తి కావడంతో లబ్ధిదారులకు మొదటి విడత డబ్బులు చెల్లించడం జరిగిందని వివరించారు. ఇండ్ల నిర్మాణం కోసం సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్మాణ పనులను పూర్తి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం జిల్లాను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిరుపేదలకు ఐటిడిఏ పరిధిలోని ఆదివాసి గిరిజనులకు ఇండ్ల నిర్మాణం కోసం అదనపు ఇండ్లను కేటాయించిందని అన్నారు.ఈ కార్యక్రమములలో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



## వీరభద్రుడి ఆభరణాల

# లాకర్ తాళం మాయం..?




భీమదేవరపల్లి, మే 07(మేజర్ న్యూస్ సూర్య): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆభరణాలకు రక్షణ ఉందా.. లేదా.. అన్న అనుమానాలు కలుగుతున్నాయి. స్వామివారి ఆభరణాల లాకర్ తాళం మాయం కావడంతో భక్తులు ఆందోళన చెందుతున్నారు. నాలుగేళ్లుగా బ్యాంకు లాకర్ తెరుచుకోకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆనాటి ఆలయ కార్యనిర్వాహణాధికారి నుంచి ప్రస్తుత అధికారి వరకు ఆభరణాలకు సంబంధించిన లాకర్ తాళం అందకపోవటం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. అసలు లాకర్ లో స్వామివారి ఆభరణాల లెక్కలు సరిగా ఉన్నాయో.. లేవో అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. భక్తులు స్వామి వారికి అందించే కానుకలపై భద్రత కరువైందని దీన్నిబట్టి చూస్తే అర్థమవుతుంది. ఆలయ అధికారుల నిర్లక్ష్యంతో వీరభద్ర స్వామి భక్తులకు నమ్మకం సడలుతోంది. నిత్య అర్చనలు జరిగే ఆలయంలో ఆభరణాల రక్షణ పై శ్రద్ధ తీసుకోకపోవడంతో పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీనిపై ఆలయ ఈవో కిషన్ రావును వివరణ కోరగా ఈ అంశంపై దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులకు గతంలో లేఖ రాసినట్లు వెల్లడించారు. ఈనెల 22న దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నాలుగేళ్లుగా ఆలయంలో పనిచేసిన ఈఓ ల సమక్షంలో లాకర్ తెరిచేందుకు ఉన్నతాధికారులు నిర్ణయించినట్లు చెప్పారు. బ్యాంకు లాకర్ తెరిచి దేవుని సొమ్ము, ఆభరణాల లెక్కలు చూడాలని భక్తులు కోరుతున్నారు.

## పుష్కరాల్లో ప్రత్యేక ఆకర్షణగా సరస్వతి మాత విగ్రహం

కాళేశ్వరం మే 07 మేజర్ న్యూస్ సూర్య: కాళేశ్వరం లో జరగనున్న పుష్కరాల్లో సరస్వతి మాత విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలువనుంది. మూడు రోజుల క్రితం విగ్రహ పీఠం తమిళనాడులోని మహాబలిపురం నుంచి కాళేశ్వరం చేరుకుంది. బుధవారం భారీ క్రేన్ సాయంతో శిలతో తయారైన పీఠాన్ని సిమెంట్ బేస్ పైకి చేర్చారు. సరస్వతి మాత విగ్రహాన్ని తిలకించేందుకు గ్రామస్థులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు.

# భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలి



## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

## ఇల్లంద వ్యవసాయ మార్కెట్లో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

వర్ధన్నపేట, మే 07, మేజర్ న్యూస్ సూర్య: భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకుని గ్రామాలను భూ సమస్యలు లేని పల్లెలుగా తీర్చిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. భూ భారతి అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలన్నారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ అమలవుతున్న వర్ధన్నపేట మండలం కట్రియాల, ఇల్లంద గ్రామాల్లో నిర్వహించిన భూభారతి సదస్సుల్లో పాల్గొని రైతులకు చట్టంపై అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేసి, భూ సమస్యలపై రైతులు చేసుకొన్న దరఖాస్తులను పరిశీలించి పరిష్కారానికి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూరైతులకు భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు రాష్ట్ర





ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వర్ధన్నపేటను పైలట్ మండలంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డుల తప్పులు, విస్తీర్ణంలో హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, సర్వే నంబర్ల మిస్సింగ్, పట్టా పాస్ పుస్తకాలు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసు లు, హద్దుల నిర్ధారణ, పార్ట్ -బీ కింద చేర్చిన భూ ముల తదితర దరఖాస్తులను స్వీకరిస్తారని తెలిపారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్కును పనితీరును కలెక్టర్ పరిశీలించారు.అనంతరం మండలంలోని ఇల్లంద వ్యవసాయ మార్కెట్లో గల ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా టార్పాలిన్ అందుబాటులో ఉంచుకొని ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రావాణా జరిగేలా చూడాలని మిల్లర్లకు సూచించారు. కార్యక్రమాల్లో డిఆర్ఓ విజయలక్ష్మి, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, తహసీల్దార్ విజయసాగర్, ఆర్డీఓ కార్యాలయ ఏవో రమేష్ సంబంధిత శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ప్రొసీడింగ్‌లను వెంటనే అందజేయండి





## ప్లానిటోరియం, కౌన్సిల్ హాల్ పునరుద్ధరణ పనులలో వేగం పెంచండి

### నగర మేయర్ గుండు సుధారాణి

### ప్లానిటోరియం కౌన్సిల్ హాల్ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలన



వరంగల్ టౌన్, మే 07, మేజర్ న్యూస్ సూర్య: బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో గల ప్లానిటోరియం కౌన్సిల్ హాల్ లలో కొనసాగుతున్న పునరుద్ధరణ పనులలో వేగం పెంచాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.బుధవారం ప్లానిటోరియం తో పాటు కౌన్సిల్ హాల్ లో జరుగుతున్న పనులను ప్రత్యక్షం గా పరిశీలించి సమర్ధవంతంగా పూర్తి చేయుటకు మేయర్ అధికారులకు తగు సూచనలు చేశారు. ప్లానిటోరియం లోపల కొనసాగుతున్న ఇంటీరియర్ పనులను పరిశీలించిన మేయర్ ప్లానిటోరియం లోపలి ఆవరణ లో పిల్లలలో విజ్ఞాన తృష్ణ ను పెంచేలా ఏమి చేస్తే బాగుంటుందో సూచించాలని బిర్లా ప్లానిటోరియం టెక్నికల్ అధికారిని అడిగి తెలుసు కున్నారు.75 మంది షో ను ఒకేసారి వీక్షించడానికి వీలుగా రూపొందించాలని మేయర్ సూచించారు. కౌన్సిల్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించిన మేయర్ హాల్ పక్కన నిర్మించిన టాయిలెట్స్ ను పరిశీలించారు. అనంతరం కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసే టైల్స్ నమూనా లను ఈ సందర్భం గా మేయర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్సీ శ్రీనివాస్, ఈ ఈ రవికుమార్ ,ఏ ఈ రాగి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత



గీసుగొండ మే 07 మేజర్ న్యూస్ (సూర్య) గీసుగొండ మండల కేంద్రానికి చెందిన దౌడు కట్టయ్య అనే నిరుపేద వ్యక్తి అనారోగ్యంతో మరణించారు.మృతుడు గతంలో సిపిఎం పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేశారు.కాగా అతని అంత్యక్రియల సహాయార్థం, అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ మానవత్వంతో స్పందించి రూ.5వేలు ఆర్థికసహాయాన్ని పంపించగా, అట్టి నగదును ప్రభుత్వ ఉపాధ్యాయులు కర్ణకంటి రాంమూర్తి మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ దౌడు బాబు, పెద్దలు బండారు వెంకటేశ్వర్లు, పాకనాటి సారయ్య, దౌడు మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే టౌన్ ప్లానింగ్ అధికారులతో సమావేశం

వరంగల్ టౌన్, మే07, మేజర్ న్యూస్ సూర్య: ఎల్ ఆర్ ఎస్ ప్రొసీడింగ్ లను వెంటనే అందజేయాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో టౌన్ ప్లానింగ్ అధికారులతో జరిగిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్ధవంతం గా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ల్యాండ్ రెగ్యులేషన్ స్కీమ్ ద్వారా 30,500 దరఖాస్తులను ప్రాసెసింగ్ చేయడం ద్వారా బల్దియా కు సుమారు రూ.130 కోట్ల ఆదాయం సమకూరిందని, డబ్బులు చెల్లించిన దరఖాస్తు దారు లకు క్రమబద్ధీకరణకు చెందిన ప్రొసీడింగ్ లను అందజేయాలని అన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నగర వ్యాప్తం గా శిథిలావస్థ లో ఉన్న భవనాలను గుర్తించి నోటీసులు అందజేయాలని సూచించగా, ఇప్ప టివరకు 348 భవనాలకు నోటీసులు అందజేసినట్లు సిటీ ప్లానర్ తెలిపారు. బడా భవనాలలో ఉన్న సెల్లార్ లలో ఏమైనా నిర్మాణాలు ఉంటే తొలగింపు, ఖాళీ చేయించాలని సెల్లార్ లలో ఉండే ఎలక్ట్రికల్ డివైజ్ లు మొదటి అంతస్తులో ఉండేలా చూడాలని, మోటార్ పంపు సెట్ లను అందుబాటులో ఉంచాలని, టిజి బిపాస్ లో బిల్డింగ్ పర్మిషన్ లను నిర్దిష్ట గడువు లోగా అనుమతిలు మంజూరు జరిగేలా చూడాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమం లో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏ సి పి లు శ్రీనివాస్ రెడ్డి, రజిత ఖలీల్, నస్రీన్, టి పి ఎస్ లు రోజా రెడ్డి , సుమన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగ వాసవి మాత జయంతి వేడుకలు

స్టేషన్ ఘనపూర్, మే07,మేజర్ న్యూస్(సూర్య): ఆర్య వైశ్య కుల దేవత వాసవి మాత జయంతి సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి గ్రామంలో గల నగరేశ్వరాలయంలో బుధవారం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐవిఎఫ్ స్టేషన్ ఘనపూర్, వాసవి వనిత ప్లాటినం క్లబ్ సభ్యులు,ఆర్య వైశ్య సోదర సోదరీమణులు సహస్ర కిట్టి పార్టీ సభ్యులు దాదాపు 150 మంది మహిళలు అమ్మవారికి పంచామృత అభిషేకం చేసి అలంకరణ అనంతరం కుంకుమ పూజలు చేసారు. అనంతరం సామూహిక భోజనాలు చేసారు. ఈ కార్యక్రమం లో ఐవిఎఫ్ యాదా శ్రీనివాస్, అంచూరి శ్రీరాములు, జొన్నల మహేందర్, బెలిదే వెంకన్న, పార్సి రంగారావు ,గౌరిశెట్టి శ్రీనివాస్,జిల్లా రాములు, సరాబు ఆంజనేయులు, పడకంటి కృష్ణమూర్తి,నాగబండి వెంకట్రాంనర్సయ్య,పార్శి హన్మాంతా రావు, పార్సి జమునరాణి, సౌభాగ్యం, నిర్మల, వనితక్లబ్ బాధ్యులు గన్ను కళావతి ,పోకల స్వర్ణమౌజుల గన్ను జయలలిత తదితర భక్తులు పాల్గొన్నారు.





## రాజకీయ లబ్ధి కోసమే మంత్రి పై అసత్య ఆరోపణలు

### పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య

### మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహాల్ రావు

### పుట్ట మధు ఆరోపణలు ఖండించిన కాంగ్రెస్ నాయకులు

మల్హార్, మే 07 మేజర్ న్యూస్ సూర్య : రాజకీయ లబ్ధి కోసమే మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పై మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జీ పుట్ట మధు అసత్య ఆరోపణలు చేస్తున్నారని పిఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహాల్ రావు అన్నారు. బుధవారం మండలంలోని పెద్దతూండ్ల లో విలేకరుల సమావేశం నిర్వహించి పుట్ట మధు మంగళవారం చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని తెలిపారు. పదేళ్లుగా అందాకారంరో ఉన్న పుట్ట మధు కిషన్రావుపెల్లి అటవీ మీదుగా ఎందుకు రోడ్డు వేయలేదో సమాధానం చెప్పాలని అన్నారు. కిషన్రావుపల్లి రోడ్డు నిర్మాణం కోసం మంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక పుట్ట మధు అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తే తప్పకుండా ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వారి కాటారం యూత్ డివిజన్ కార్యదర్శి మండల రాహుల్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం క్రాంతి, పెద్దతూండ్ల గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల వెంకటస్వామి యాదవ్, నాయకులు గడ్డం వేణు, బండారి నర్సింగరావు, పోలం రవి, గాజ తిరుపతి, జోడు సదయ్య, మల్లయ్య,సాయి కుమార్, ప్రశాంత్, శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులైన నిరుపేదలను ఎంపిక చేయాలి

**ఎంపిక ప్రక్రియలో నిబంధనల మేరకు అత్యంత పారదర్శకను పాటించాలి**

**రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి. పి. గౌతమ్**

**కుడా కార్యాలయంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద లతో కలిసి అధికారులతో సమీక్ష**



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 07, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులైన నిరుపేదలను ఎంపిక చేయాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి. పి. గౌతమ్ అన్నారు. బుధవారం హనుమకొండ కుడా కార్యాలయంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జీడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు పథకం లబ్ధిదారుల వెరిఫికేషన్ ప్రక్రియ పై వెరిఫికేషన్ అధికారులతో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి. పి. గౌతమ్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని గ్రామాలు, గ్రేటర్ వరంగల్ నగరం లోని వార్డుల వారీగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పాటిస్తున్న వేరిఫికేషన్ ప్రక్రియ, అర్హులు, అనర్హుల జాబితాను ఎలా గుర్తిస్తున్నారు, ఇండ్ల నిర్మాణం ఎలా జరుగుతుంది, ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయి, తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి. పి.గౌతమ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఉన్న డేటా తో వెరిఫికేషన్ క్షేత్ర స్థాయిలో సరిచూసుకున్న తరువాతనే నియోజక వర్గ నోడల్ అధికారి ద్వారా జాబితాను కలెక్టర్ లాగిన్ కు పంపాలన్నారు. పైలట్ గ్రామాలలో ఇప్పటి వరకు ఇండ్లు ప్రారంభం కాని వారి స్థానంలో ఇతర గ్రామానికి చెందిన వారిని ఎంపిక చేస్తామన్నారు. వర్ధన్నపేట పరిధిలో పలు ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేస్తున్నట్లు వెరిఫికేషన్ అధికారి చెప్పడంతో హౌసింగ్ ఎండీ గౌతమ్ అభినందనలు తెలిపారు. లబ్ధిదారు వేగంగా ఇల్లు నిర్మాణంలో స్లాబ్ పూర్తి చేసుకోవడం నిజంగా అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలను ప్రాతిపాదికగా తీసుకోవాలని వెరిఫికేషన్ అధికారులకు సూచించారు. లబ్దిదారుడు సరసమైన ధరలో దశలవారీగా ఇండ్ల నిర్మాణం చేసుకునేలా ప్రతి దశలో అధికారులు తప్పనిసరిగా పర్యవేక్షించాలని అన్నారు. ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన నియమించబడినఏఈ లను ప్రస్తుతం గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించాలని, ఆ తదుపరి త్వరలో నగరంలో చేపట్టే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పర్యవేక్షణకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వార్డులలో అనర్హుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లయితే ఇందిరమ్మ కమిటీ దృష్టికి తీసుకెళ్లి, ఆ తదుపరి చర్యలు చేపట్టాలన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని పలు వార్డుల్లో జాబితా వెరిఫికేషన్ ఎలా జరుగుతుందనే వివరాలను వార్డు అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్న దృష్ట్యా లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ సామగ్రి ఖర్చులు భారం కాకుండా ఉండేందుకు మాట్లాడనున్నట్లు తెలిపారు. కార్మిక శాఖ అధికారులు, మండలాల తాపీ మేస్త్రి సంఘాలతో త్వరలో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల జాబితా వెరిఫికేషన్ లో అర్హులు, అనర్హుల జాబితాను సరిచూసుకోవాలన్నారు.వరంగల్ జిల్లాతో పాటు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని పలు వార్డుల్లో జాబితా వెరిఫికేషన్ ఎలా జరుగుతుందనే వివరాలను వార్డు అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. అంతకు ముందు గ్రేటర్ వరంగల్ పరిధిలోని సోమిడి, వడ్డేపల్లి, దేశాయిపేట₹ ప్రాంతాల్లో వేరిఫికేషన్ అధికారులు నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఎండి విపి గౌతమ్ బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే తో కలసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి పారదర్శక నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు. సమావేశంలో రాష్ట్ర ఇందిరమ్మ ఇండ్ల చీఫ్ ఇంజనీర్ చైతన్య కుమార్, జిల్లా నోడల్ అధికారులు రామిరెడ్డి, రవీందర్ నాయక్, నియోజకవర్గ నోడల్ అధికారులు, వెరిఫికేషన్ అధికారులు తదితరులు, సిబ్బంది పాల్గొన్నారు.





## మనుగొండలో వందేళ్ల క్రైస్తవ చరిత్రకి కీర్తి కిరీటం



గీసుగొండ మే 07 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మనుగొండ గ్రామం వందేళ్ల క్రైస్తవ చరిత్రకు సాక్షిగా మహోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. 1925లో గుంటూరు జిల్లా నుంచి వలస వచ్చిన రోమన్ క్యాథలిక్ కుటుంబాలు ఈ గ్రామంలో స్థిరపడి, అక్కడే చర్చిని స్థాపించారు.ఇప్పుడు ఆ చర్చి స్థాపనకు నూరేళ్లు పూ ర్తవుతున్న నేపథ్యంలో, గ్రామస్తులు బుధవారం శతాబ్దోత్స వాన్ని ఘనంగా జరుపుకోనున్నారు.ఈ చారిత్రక సందర్భాన్ని చిరస్మరణీయంగా మార్చేందుకు, గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు,సామాజిక సేవకుడు అల్లం బాలకిషోర్ రెడ్డి – స్వప్న దేవి దంపతులు తమ స్వంత ఖర్చుతో చర్చి ఆవరణలో ధ్వజస్తంభాన్ని (ఉత్సవ జ్ఞాపిక) ఏర్పాటు చేశారు.ఖమ్మం పీఠాధిపతి ప్రకాశ్ సగిలి ప్రతిష్ఠించిన ఈ స్తంభానికి,వరంగల్ మేత్రాసన కార్యనిర్వాహకుడు దుగ్గెంపూడి విజయ పాల్ రెడ్డి, విచారణ గురువు బాసాని చిన్నపురెడ్డి, మర్రి రెడ్డి తదితర క్రైస్తవ సమాజ పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.గ్రామ ప్రజలు,క్రైస్తవ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శతాబ్దోత్సవ వేడుకను ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా నిలిపారు.


# పేదింటి ఆడబిడ్డలకు వరం కళ్యాణ లక్ష్మి

### పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే జీఎస్సార్

చిట్యాల, మే 7,7 మేజర్ న్యూ స్: పేదింటి ఆడ బిడ్డలను ఆదుకోవడంలో ప్రజా ప్రభుత్వం ముందుంటుందని, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చిట్యాల, టేకుమట్ల మండలంలోని వివిధ




గ్రామాలకు చెందిన 47 మంది లబ్ధిదారులకు రూ..47.05 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ... రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాలు కల్పించిన ఘనత రేవంత్ రెడ్డి సర్కార్ కు దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభం లో ఉన్న పేద ప్రజల సంక్షేమ కోసం అనేక సంక్షేమ పథకాలను కొనసాగిస్తుందన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తూ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందన్నారు. పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఉందని ఎమ్మెల్యే అన్నారు. పేద ప్రజల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.

రాష్ట్రంలో మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల టేకుమట్ల తహసీల్దార్ లు ఇమామ్ బాబా షేక్, విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముఖిరాల మధు వంశీకృష్ణ, టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, నాయకులు చిలకల రాయకోమురు, గంగదరి రవీందర్, బుర్ర లక్ష్మణ్ గౌడ్, బుర్ర శ్రీనివాస్, అల్లకొండ కుమార్, తడక కుమార్ అల్లం రాజు, ఆదిరెడ్డి, బుర్ర మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.




# తాడిచెర్ల లో ప్రారంభమైన ఏటిఎమ్ సేవలు

### కేడిసీసీ బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోండి

### మేనేజర్ పంతకాని వెంకటరాజం




మల్హర్, మే 07 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల లో కేడిసీసీ బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏటిఎమ్ సేవలు బుధవారం నుండి ప్రారంభమైనట్లు కేడిసీసీ బ్యాంకు మేనేజర్ పంతకాని వెంకటరాజం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేడిసీసీ బ్యాంకు వద్ద ఏర్పాటు చేసిన ఏటిఎమ్ సేవలతో పాటు బ్యాంకు సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అఖిల భారత స్థాయిలో గత దశాబ్దపు అత్యుత్తమ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు గా గుర్తింపు పొంది ఏడు సంవత్సరాలుగా అనేక అవార్డులు అందుకున్నట్లు పేర్కొన్నారు. కె.డి.సి.సి. బ్యాంకులో డిపాజిట్ చేయడం ద్వారా ఇతర బ్యాంకుల కంటే అత్యధికంగా వడ్డీ 7.60 శాతం సీనియర్ సిటిజన్స్ కు 8.10 శాతం లబ్ది పొందవచ్చునని తెలిపారు. బంగారు ఆభరణాల హామీ పై రుణ సౌకర్యం ఉందన్నారు. డిపాజిట్లపై రూ 5లక్షల వరకు డిఐసిజిసి చే ఇన్సూరెన్స్ భద్రత పాటు బ్యాంకు అన్ని శాఖలలో లాకర్స్ సౌకర్యం ఉన్నట్లు తెలిపారు.

# ఉద్యోగులపై ముఖ్యమంత్రి వ్యాఖ్యలు సరికాదు

### యు.ఎస్.పి.సి వరంగల్ జిల్లా నాయకులు

వరంగల్ 07 మేజర్ న్యూస్ (సూర్య)ఉద్యోగ,ఉపాధ్యాయులకు సంబంధించిన న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని యు.ఎస్.పి.సి వరంగల్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు.బుధవారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ, వరంగల్ జిల్లా శాఖ సమావేశం వరంగల్ హనుమకొండలోని టీఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగాయు.ఎస్.పి.సి నాయకులు మాట్లాడుతూ ఉద్యోగ,ఉపాధ్యాయులకు సంబంధించిన న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేకమార్లు ఉద్యోగ సంఘాలు ముఖ్యమంత్రిని, మంత్రులను, అధికారులను కలిసి వినతి పత్రాలు సమర్పించి, విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం వల్లనే ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్యవేదిక టీజేఏ జేఏసి ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ ప్రకటించడం జరిగింది . వాస్తవంగా ఉద్యోగులు అడిగినవి తమకు న్యాయంగా రావాల్సిన వాటి గురించే అడుగుతున్నారు తప్ప, గొంతెమ్మ కోరికలు కాదు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నుండి పెండింగ్లో ఉండి న్యాయంగా రావలసినటువంటి ఐదు డిఏలు,పిఆర్సి,ఉద్యోగులకు హాస్పటల్లో ట్రీట్మెంట్ కొరకు హెల్త్ కార్డులు, పాత పెన్షన్ విధానం అమలు అలాగే ఉద్యోగులు, తమ వేతనం నుంచి మినహాయించి, దాచుకున్న డబ్బులుజెడ్పి జిపిఎఫ్,టి ఎస్ జి ఎల్ ఐ లోన్లు,పార్ట్ ఫైనల్ గత మూడు సంవత్సరాలుగా ఏ ఒక్కరికి క్రెడిట్ చేయడం లేదు.2024 మార్చి నుండి రిటైర్ అయినటువంటి ఉపాధ్యాయులకు పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వకుండా పెన్షన్ మంజూరు చేయకుండా అనేక ఇబ్బందులకు ప్రభుత్వం గురిచేస్తుంది.ముఖ్యమంత్రి ఉద్యోగులు కూడా ప్రజల్లో భాగమే అనేవిషయం మర్చిపోవద్దు న్యాయంగా రావలసిన వాటిని




ఉద్యోగులు అడుగుతున్నారు తప్ప బోనస్ కానీ గొంతెమ్మ లు కోరికలు కోరడం లేదు కానీ ముఖ్యమంత్రి ఉద్యోగులను అవమానించే విధంగా మాట్లాడడం సరైన విధానం కాదు. ప్రభుత్వ పెద్దగా, ఒక తండ్రిగా ఉద్యోగులను పిలిచి సామరస్యంగా చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించాలి తప్ప బహిరంగ వేదికలపై ఉద్యోగులను అవమానపరిచే విధంగా మాట్లాడడం విచారకరం ఇప్పటికైనా జేఏసీ నాయకులను చర్చలకు ఆహ్వానించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ వరంగల్ జిల్లా శాఖ నాయకులు సి.సుజన్ ప్రసాద రావు, యు.అశోక్,కె నరసింహులు,టి. ఆనందచారి ,ఎం.నరసింహ చారి, కె.సదానందం తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ముగిసిన విద్యుత్ భద్రతా వారోత్సవాలు

**భద్రతా ప్రమాణాలు పాటిస్తూ ప్రమాదాలను నివారిద్దాం**

**డిఈ ఆపరేషన్ స్టేషన్ ఘనపూర్ వై.రాంబాబు**

స్టేషన్ ఘనపూర్,మే 07,మేజర్ న్యూస్(సూర్య): ఎన్పిడిసిఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాలతో ఈ నెల1వ తేదీ నుండి 7వ తేదీ బుధవారం వరకు విద్యుత్ భద్రతావారోత్సవాల్లో బాగంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించి సిబ్బందితో పాటు వినియోగదారులకు విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కల్పించడం జరిగిందని విద్యుత్ శాఖ స్టేషన్ ఘనపూర్ డిఈ వై.రాంబాబు తెలిపారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పై అధికారుల ఆదేశాలతో విజయవంతంగా




విద్యుత్ భద్రతా వారోత్సవాలు పూర్తి చేశామని ప్రమాద రహిత సంస్థగా మార్చడమే ఏకైక లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. అందుకు ఇప్పటికే అవగాహన కల్పించి అవసరమైన భద్రతా పరికరాలు ఎర్త్ కర్రలు,చేతి తొడుగులు,శిర కవచాలు లాంటి వివిధ సామాగ్రి ఘనపూర్,పాలకుర్తి ఏడీఈలు రణధీర్ రెడ్డి,శ్రీనివాస్ ద్వారా సిబ్బందికి చేరవేశామన్నారు. వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఏర్పడినా అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ 1912 నంబర్ కు సమాచారం అందించాలన్నారు. విద్యుత్ నియంత్రికల వద్ద సొంతంగా ఫ్యూజులు మార్చడం కాని,స్థంబాల మీద కాలిపోయిన తెగిపోయిన తీగలను సరిచేయడం లాంటివి చేయకూడదని పేర్కొన్నారు.విద్యుత్ పరంగా ఎలాంటి అంతరాయం ఏర్పడినా దగ్గరలో ఉన్న సిబ్బందికి సమాచారం అందించాలన్నారు.



నాణ్యమైన విద్యుత్ పరికరాలను మాత్రమే వాడాలన్నారు.రైతులు వ్యవసాయ బోరుబావుల వద్ద ఆటోమేటిక్ స్టాటర్లను తొలగించి కేపాసిటర్లను అమర్చి విద్యుత్ పొదుపును పాటించాలన్నారు.ఈవేసవిలో లోఓల్టేజ్ , ఓవర్లోడ్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు విద్యుత్ ఉప కేంద్రాల్లో అదనపు పవర్





ట్రాన్స్ఫార్మర్లతో పాటు ఫీడర్లను,పట్టణ పరిధిలో అదనపు విద్యుత్ నియంత్రికలను వదులుగా ఉన్న తీగలను గుర్తించి మధ్యలో స్థంబాలను ఏర్పాటు చేసి జరగబోయే ప్రమా దాలను నివారించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. వినియోగదారులు బకాయిలు లేకుండా విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలన్నారు. విద్యుత్ సిబ్బంది ఫీల్డులో జాగ్రత్తలు తీసుకోవాలని ము ఖ్యంగా లైన్ క్లియర్ తీసుకున్న సం. దర్భాల్లో ఎర్త్ కర్రలు తప్పకుండా వాడాలన్నారు. విద్యుత్ సిబ్బంది భద్రత ప్రమాణాలు పాటిస్తూ ప్రమాదాలు నివారించాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఏఈలు శంకర్, లక్ష్మీ నారాయణ,శివకుమార్,విశ్వ సాహితీ,రణధీర్ రావ్,సత్తయ్య,లైన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, లైన్మెన్ వాసం శ్రీధర్,అన్వర్ పాషా,సురేందర్ రెడ్డి , సబ్ ఇంజనీర్లు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.


# రేగొండ, భాగిర్తిపేట గ్రామాల్లో భూ భారతి అవగాహన సదస్సులు

**ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జీఎస్సార్**

**10న జరిగే భూ భారతి సదస్సుకు రానున్న మంత్రి పొంగులేటి**

**రేగొండ భూ భారతి సదస్సులో వెల్లడించిన ఎమ్మెల్యే**

రేగొండ,మే 07, మేజర్ న్యూస్ (సూర్య) :జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భూ భారతి పైలట్ మండలమైన రేగొండ మండలంలోని రేగొండ, భాగిర్తిపేట గ్రామాలల్లో బుధవారం తహసీల్దార్లు శ్వేతా, సత్యనారాయణ స్వామి ల ఆధ్వర్యంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సుల్లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ అధికారులకు పలు సూచనలు చేసినట్లు తహశీల్దార్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే



మాట్లాడుతూ... గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టం భూ



భారతిని తీసుకు వచ్చిందన్నారు. ధరణి వల్ల పట్టాల జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి ఆవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతిని సులువైన, పటిష్టమైన చట్టంగా అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూములు కొన్నా, అమ్మినా లైసెనస్డ్ సర్వేయర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసు పుస్తకాల్లో నమోదు చేస్తారని తద్వారా భూమి గుర్తింపుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఈ నెల 10వ తేదీన రేగొండ మండలంలో ఒక గ్రామంలో జరిగే భూ భారతి అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



పాల్గొంటారని రేగొండ లో నిర్వహించిన సదస్సులో ఎమ్మెల్యే వెల్లడించారు. కాగా మూడవ రోజు సదస్సులో భాగంగా రేగొండ గ్రామం నుండి 254 దరఖాస్తులు, భాగిర్తిపేట గ్రామం నుండి 361 దరఖాస్తులు వచ్చినట్లు తహశీల్దార్లు శ్వేతా సత్యనారాయణ రావు లు తెలిపారు. మొత్తంగా బుధవారం రోజు ఇరు గ్రామాల రైతుల నుండి 615 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట తహశీల్దార్లు శ్వేతా,సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ వెంకటేశ్వర రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి సాబీర్ అలీ, యువజన అధ్యక్షుడు క్రాంతి, మాటూరి తిరుపతి, శ్రీపతి సంతోష్, నీరటి సదయ్య, శ్రీనివాస్, ముద్దమల్ల రవి, వీరబ్రహ్మం, శ్రీపతి రవి, పెండేల సంజీవ, కొమురయ్య, అశోక్ పలువురు జిల్లా, మండల కాంగ్రెస్ నేతలు, జూనియర్ అసిస్టెంట్ జి.రాజు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దివంగత ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ప్రారంభ సభను జయప్రదం చేయండి

### కంచ వెంకన్న వాల్ పోస్టర్ ఆవిష్కరణ..



కేసముద్రం, మే 7:కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎంసిపిఐయు, ఏఐసీటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల12న, సోమవారం వరంగల్ జిల్లా మచ్చాపూర్ లో నిర్వహించే ఎంసీపీఐయు పార్టీ వ్యవస్థాపకులు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ప్రారంభ సభను జయప్రదం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంసీపీఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ... అమరజీవి మద్ది కాయల ఓంకార్ నర్సంపేట నియోజకవర్గం నుండి 5 సార్లు ఏకధాటిగా ఎమ్మెల్యేగా గెలిచినాడని ఆయన ప్రజల సమస్యల ను గుర్తించి వాటి పరిష్కారం కోసం గళ మెత్తాడని,దాంతో పాలకులకు కనువిప్పు కలిగే విధంగా సమస్యల అధ్యయనం చేసి ప్రజల మనిషిగా గుర్తింపు పొందాడని అన్నారు. 1984లో ఎంసిపిఐ పార్టీని స్థాపించి అంచలంచెలుగా ఎదుగుతూ దేశవ్యాప్తంగా పార్టీని విస్తరింపచేసి 2006లో ఎంసిపిఐ యు గా ఏర్పరచారని అన్నారు. నిత్యం బడుగు,బలహీన వర్గాల సామాజిక అభివృద్ధి కొరకు తన జీవితకాలమంతా పోరాటాలను కొనసాగించారని,వారి పోరాట ఫలితమే నేడు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణనని కంచ వెంకన్న అన్నారు. ఈ సభకు ప్రముఖ కవులు గోరేటి వెంకన్న,జయరాజు గాయకులు యోచన,ప్రజా కళాకారులు,వామపక్ష పార్టీల నాయకులు భారీ ఎత్తున హాజరవుతున్నా రని ఈ సభ విజయవంతం కొరకు విద్యార్థులు, యువకులు,సామాజిక ఉద్యమకారులు,అభిమానులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బొల్లోజు రామ్మోహన్ చారి, ధరావత్ రమేష్,వేల్పుల వెంకన్న,గుగులోతు రాజు,రమణ బోయిన సురేష్,దుగ్గిరాల వెంకన్న, ధారావత్ వీరన్న, సాంబ, బెజ్జం ఐలేష్,కస్తూరి వెంకన్న,లాకావత్ రవి,దేవుల,బానోత్ ఈసు, పుల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రదేశం సందర్శన...



కేసముద్రం ,మే 7: కేసముద్రం మండలం, కోరుకొండపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబుబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు గొడిశాల వెంకన్న సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పని ప్రదేశంలో మౌలిక వసతులు నీడ కోసం టెంట్, మంచినీటి సౌకర్యం, ప్రథమ చికిత్స కొరకు మెడికల్ కిట్లు, పారలు,గడ్డపార,పనిముట్లు ఏర్పాటు చేయాలని, 200 రోజులు పని దినాలు పెంచి రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలని, భూమిలేని పేదలకు సంవత్సరానికి 12000 రూపాయల ఆత్మీయ భరోసా పథకం అందరికీ అమలు చేయాలని,బడ్జెట్లో ఉపాధి పనుల కొరకు నిధులు తగ్గించారని, ఉపాధి హామీ చట్టం రక్షణ కొరకు మే 20వ తారీకు జరిగే దేశవ్యాప్త కార్మికుల నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చొప్పరి దేవేందర్, గుండెల కొమురయ్య, మంగి స్వరూప, గుజ్జునూరి అరుణ, మహంకాళి వెంకన్న, నాగెల్లి ఉమా జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య...

# విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించండి..



### బేరువాడలో ప్రధానోపాధ్యాయులు బీరం జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో బడిబాట

కేసముద్రం, మే 7: విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని బేరువాడ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీరం జనార్దన్ రెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం బేరువాడ గ్రామంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీరం జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా, ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతు న్న ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, నాణ్యమైన మధ్యాహ్న భోజనం,ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ , రాగి జావా,రెండు జతల బట్టలు ఇస్తూ నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ఇంగ్లీష్ మాధ్యమంలో బోధన జరుగుతుందని వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రైవేటు పాఠశాలలో చేర్పించి ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బానోతు వాగ్య,



కోడం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పనికి ఆహారపథకంలో పాల్గొంటున్న విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీరం జనార్దన్ రెడ్డి కోరారు.

## పులిగిల్ల కౌకొండలో భూభారతి రెవెన్యూ సదస్సు





నడికుడ మే 7 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి ఆర్ ఓ ఆర్ చట్టం పైలెట్ ప్రాజెక్టు నడికుడ మండలంలో రెవిన్యూ సదస్సులు మూడవరోజు పులిగిల్ల మరియు కౌకొండ గ్రామంలో భూభారతి మండల స్పెషల్ ఆఫీసర్ మంగిలాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. పులిగిల్ల గ్రామంలో 147 మంది అన్నదాతలు భూ సమస్యలపై దరఖాస్తులు చేసుకోవడం జరిగింది. అదేవిధంగా కౌకొండ గ్రామంలో 98 మంది అన్నదాతలు భూ సమస్యలపై సంబంధిత అధికారులకు దరఖాస్తులు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ గ్రామాలలో భూ సమస్యలు ఉన్నవారు దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత అధికారులు పరిశీలించి వాటిని పరిష్కరిస్తారని అన్నదాతలు అధికారులకు సహకరించాలని సమస్యలు పరిష్కరించడానికి అధికారులు భూ భారతి రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భూభారతి రెండు గ్రామాల టీం అధికారులు మరియు అన్నదాతలు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీ వాసవి జయంతి వేడుకలు..

### వాసవి పతాకాన్ని ఆవిష్కరించిన

### తొనుపునూరి (గిరి గిరి) వెంకటేశ్వర్లు..







కేసముద్రం, మే 7, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సీతారామ స్వామి ఆలయంలో బుధవారం కేసముద్రం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యం లో 47వ,వార్షిక శ్రీ వాసవి జయంతి ఉత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ కమిటి అధ్యక్షులు వోలం సత్యనారాయణ వాసవి మాత చిత్రపటానికి పూలమాల సమర్పణ చేయగా,కేసముద్రం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తొనుపునూరి వెంకటేశ్వర్లు (గిరి గిరి) వాసవి పతాకావిష్కకరణ చేసి ఉత్సవాలు ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసముద్రం మండలంలోని సమస్త ఆర్యవైశ్యలందరికీ అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిజ్జాల ప్రభాకర్,వోలం గోవర్ధన గిరి,తేరాల సమ్మయ్య, వోలం చంద్రశేఖర్, మంచన శంకర్ రావు,వోలం శ్రీనివాస్ ,మంచన శ్రీనివాస్, తవిడిశెట్టి రవీందర్ , బచ్చు లక్ష్మినారాయణ,కొత్తపల్లి శేఖర్, చిల్లంచర్ల సతీష్, మాలె రవి,వోమ సంతోష్,శ్రీరాం చంద్రన్, తొనుపునూరి భాస్కర్, మంచన మనోహర్, వెలిశాల నాగరాజు,ఓలం సతీష్,లెంకలపల్లి రాజు, వెలిశాల కిరణ్ తో పాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ కు జాతీయ పతాకంతో సిపిఐ సంఘీభావం







### భారత సైన్యానికి రెడ్ సెల్యూట్

### పహల్గాం అమరులకు లాల్ సలాం

### దేశ సమగ్రత సమైక్యతే ప్రధానం

### జై జవాన్ జై భారత్ జై ఇండియా

### ఉగ్రవాదం ను అంతమొందించాలి సిపిఐ

### జిల్లా కార్యదర్శి బి విజయ సారథి పిలుపు

మహబూబాబాద్ టౌన్, మే 07, మేజర్ న్యూస్(సూర్య):భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ కు జాతీయ పతాకంతో సిపిఐ సంఘీభావం తెలుపుతూ మూడు కోట్ల సెంటర్లో నినాదాలు చేశారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ జై జవాన్ జై భారత్ జై ఇండియా భారత సైన్యానికి రెడ్ సెల్యూట్ అన్నారు దేశ సమగ్రత సమైక్యతే ప్రధానంగా సైనికులు ముందుకు పోవాలన్నారు ఆపరేషన్ సింధూర్ ను సిపిఐ స్వాగతిస్తుందన్నారు పాకిస్తాన్ ప్రజలపై భారత్ దాడి చేయలేదని పాకిస్తాన్ లో ఉన్న ఉగ్రవాదుల ఇండియా ఇస్తావురాలపై దాడి చేసిందన్నారు,, పాకిస్తాన్ ఉగ్రవాదులను పెంచి పోషించడం వల్లనే ఈ దుస్థితి వచ్చిందని ఈ సమయంలో ప్రజలందరూ శాంతియుతంగా ఉండాలని పిలుపునిచ్చారు,, ఉగ్రవాదాన్ని అంతమొందించాలని పిలుపునిచ్చారు దేశంలో 140 కోట్ల మంది ప్రజలు కులమతాలకు తావు లేకుండా కలిసికట్టుగా ఉగ్రవాదంపై పోరాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా పహల్గాం మృతులకు నివాళులు అర్పించడం జరిగిందన్నారు భారతదేశం గొప్ప ప్రజాస్వామిక దేశమని ఈ సమయంలో భారతీయులంతా ఒక్కటే అని చాటుతామన్నారు పాకిస్తాన్ ఇప్పటికైనా పెంచి పోషిస్తున్న ఉగ్రవాదాన్ని తుద ముట్టించాలన్నారు, పాకిస్తాన్ తో భారత్ యుద్ధం చేయడం లేదని ఉగ్రవాదంపై భారత్ యుద్ధం చేస్తుందని దానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మద్దతుగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ రెడ్డి పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న కట్లోజు పాండురంగ చారి వరిపల్లి వెంకన్న వెలుగు శ్రావణ్ , బానోతు లింగ్యా నాయక్ ఆబోతు అశోక్ వంకాయలపాటి చిరంజీవి మంద శంకర్ తండ సతీష్ సిలువేరు వికాస్ గార రవిచంద్ర బోస్ నాంచారి దాసు గాదం శ్యాం ప్రసాద్ యాదవ్ డి రమేష్ శ్రీనివాస్ జి రమేష్ జూలకంటి వేణు నరేష్ పాల్గొన్నారు.

# మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి..



### కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి..

కేసముద్రం, మే 7 :కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో ఏఐటియుసి, సిఐటియు ,ఐఎఫ్టియు కార్మిక సంఘాల నాయకులు సమావేశమై కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో రైతు,కార్మిక , ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ బడా పెట్టుబడి కార్పోరేట్లకు రెడ్ కార్పేట్ పరుస్తూ దేశ సంపదను కొల్లగొడుతు న్నారని దుయ్య బట్టారు.దశాబ్ద కాలంగా కార్మికులు ఐక్య పోరాటాలు చేసి సాధించుకున్న 29 లేబర్ కోడులను రద్దుచేసి వాటి స్థానంలో కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడులను తెచ్చి కార్మికులను బజారున పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని, కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడలు రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. అదేవిధంగా మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొని సమ్మెను విజయవంతం పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చొప్పరి శేఖర్, చాగంటి కిషన్ , శివారపు శ్రీధర్ ,జల్లె జయరాజు,మంద భాస్కర్, మిట్ట గడుపుల వెంకన్న,వడ్డెబోయిన లక్ష్మీనరసు,బండి రాజు, దారావత్ బిచ్చు పాల్గొన్నారు.

## చిన్నారి నిహారిక కు సమ్మి గౌడ్ చిలువేరు ఆశీర్వాదం.



కేసముద్రం,మే 7: కేసముద్రం మండలం తాళ్ల పూస పల్లి గ్రామానికి చెందిన మెంచు పద్మ వెంకన్న గౌడ్ దంపతుల కుమార్తె నిహారిక నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గోపా డివిజన్ అధ్యక్షులు, సమ్మె గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై చిన్నారి నిహారికను ఆశీర్వదించి, నూతన పట్టు వస్త్రాలు బహూకరించి, చిన్నారి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు తనకి మెండుగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కిరణ్, కన్నయ్య, కొండేటి కళాధర్,గొడిషాల వెంకన్న,సునీత తదితరులు పాల్గొన్నారు.

## భారత సైన్యం ప్రదర్శించిన సైనిక పాటవానికి ఒక భారతీయుడుగా నేను గర్వపడుతున్నా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వేం వెంకట కృష్ణారెడ్డి



గూడూరు మే 7 మేజర్ న్యూస్ (సూర్య): భారత సైన్యం ప్రదర్శించిన తన సైనిక పాటవానికి ఒక భారతీయుడుగా నేను గర్వపడుతున్నానని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి అన్నారు, బుధవారం రోజున ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉగ్రవాదం ఉన్మాదం ఏరూపంలో వున్నా.ఏ దేశంలో వున్నా..ప్రపంచ మానవాళికి నష్టం కలిగించేదే తప్ప లాభం చేకూర్చేదికాదు. ఉగ్రవాదం అంతం కావాల్సిందేననిఈ విషయంలో పాజిటివ్ గా ఆలోచించే ప్రపంచ శక్తులన్నీ ఏకమై, ఉగ్రవాదాన్ని అంతమొందిస్తేనే శాంతి సామరస్యాలు నెలకొంటాయని ఆపరేషన్ సింధూర పేరుతో పాకిస్తాన్లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై మాత్రమే భారత సైన్యం ఎంత విరోచితంగా దాడులు చేసిందని అంతే కాకుండా అనుక్షణం అప్రమత్తంగా వుండి దేశరక్షణలో మేమెవరికి తీసిపోము అన్నట్టుగా వారికి శక్తి సామర్థ్యాలుండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానని ఆయన అన్నారు'. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం విజయవంతం చేయాలి..

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం విజయవంతం చేయాలి-మండల వ్యవసాయ శాఖ అధికారి జై సింగ్.



నడి కూడ మే 7 మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తల కార్యక్రమం నడి కూడ మండలం కౌకొండ గ్రామంలో గురువారం ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని అన్నదాతలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారి జై సింగ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా వారి సూచనల మేరకు పండించవలసిన పంటలపై అన్నదాతలకు అవగాహన కలుగుతుందని రసాయన ఎరువులు మరియు పిచికారి మందులు ఏమాత్రం వాడాలో అవగాహన కలుగుతుందని భూములలో ఏ రకమైన పంటలు వేస్తే దిగుబడి ఎక్కువ వస్తుందో తెలియపరచడం జరుగుతుందని కావున గ్రామంలోని అన్నదాతలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్లు మంజూరులో చెప్పేది ఒకటి చేసేది ఇంకోటి



### పాలకుర్తి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు

### అసలైన అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

### స్థానిక ఎమ్మెల్యే స్పందించి పక్షపాతం లేకుండా చూడాలి

### బిఎస్పీ నియోజకవర్గం అధ్యక్షుడు ఈదునూరి ప్రసాద్

పాలకుర్తి మే 07 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అనేక అవకతవకలు జరుగుతున్నాయని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ రాపాక శ్రీశైలం ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రం శివం గార్డెన్లో పత్రికా విలేకరుల సమావేశంలో బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన చాపాక డాక్టర్ రాపాక శ్రీశైలం మాట్లాడుతూ ..పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెప్పేది ఒకటి చేసేది మరొకటిగా ఉంది అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు విషయంలో పక్షపాతం లేకుండా పార్టీలకతీతంగా అర్హులకు ఇండ్లు మంజూరు చేస్తున్నామని చెప్తున్నారు కానీ క్షేత్రస్థాయిలో మాత్రం ఇదివరకే ఇండ్లు ఉన్నవారికి అనర్హులకు పార్టీ కార్యకర్తలకు పార్టీ అభిమానులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆరోపణలు వస్తున్నాయి అని,ఈక్రమంలో ఈ విషయాన్ని బహుజన పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బిఎస్పీ అధ్యక్షులు ఈదునూరి ప్రసాద్ మాట్లాడుతూ.. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు విషయంలో అవకతవకలకు అవకాశం లేదని ప్రచారం చేసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం మరో విధంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు జరుగుతుంది అని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు జరిగిన విధానాలను చూస్తుంటే అసలైన అర్హులను పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు వారి అనుచరులకు మాత్రమే మొదటి ప్రాధాన్యత ఇచ్చినట్టుగా ఇప్పటికే రికార్డులలో స్పష్టంగా కనబడుతుందని ఈ విషయంపై ఉన్నతాధికారులు జిల్లా స్థాయి నుంచి ప్రత్యేకంగా విచారణ చేపట్టి నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు పార్టీలకతీతంగా పక్షపాతం లేకుండా అందివ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నామని ప్రసాద్ తెలిపారు. లేకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బండి పల్లి యాదగిరి తొర్రూర్ మండల ప్రెసిడెంట్ ఈదునూరి శ్రీకాంత్, బండి పెల్లి రమేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వావిలాల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఘన సన్మానం




పాలకుర్తి మే 07 మేజర్ న్యూస్ (సూర్య)%బూజ% 2025 పాసైన వావిలాల గ్రామ ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులందరికీ మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాలకుర్తి మండల విద్యాధికారి పోతుగంటి నర్సయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ప్రథమ స్థానం పొందిన మన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి పాము శృతి (562 మార్కులు)కి రూ. 6000 రెండవ స్థానం(557) పొందిన షీలా వైష్ణవి కి రూ.5000 మూడవ స్థానం పొందిన పెకటోజు శ్రీనిధి(525)కి రూ. 4000 మరియు 500 పైగా మార్కులు వచ్చిన విద్యార్థులకు రూ.500 చొప్పున మరియు శాలువాలతో తల్లిదండ్రులతో పాటుగా విద్యార్థులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన శ్రీ సంతోష్ రెడ్డి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పాలకుర్తి గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీమతి కొనుకటి రాణి యాకూబు రెడ్డి గారు 3000 రూపాయల అందజేశారు అలాగే దోపతి రామ్ రెడ్డి గారు 5000 రూపాయలు అందజేశారు. ముఖ్యఅతిథి సంతోష్ రెడ్డి గారు మాట్లాడుతూ మహాత్మా హెల్పింగ్ హాండ్స్ చేస్తున్న సేవలను కొనియాడారు. విద్యార్థిని విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని భవిష్యత్తులో సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని డ్రగ్స్ గంజాయి లాంటి మత్తుపదార్థాలు జోలికి వెళ్లకూడదని అన్నారు. మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు శ్రీ గంటా రవీందర్ గారు మాట్లాడుతూ మన ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు 100% ఫలితాలతో ఇంతకుముందు(2003-04 బ్యాచ్ చిక్కుడు ప్రభాకర్ 534 మార్కులు సాధించాడు) ప్రస్తుతం పాము శృతి(562 మార్కులు), శీల వైష్ణవి 557 మన పాఠశాలలో మార్కులు సాధించారని మెచ్చుకున్నారు. ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు . మన పాఠశాలలకు ఏ అవసరమైన నేనున్నానని అన్నారు . విద్యార్థులు బాగా చదువుకోవాలని ఉన్నత స్థాయికి రావాలని గంట రవీందర్ గారి కోరారు . ప్రధానోపాధ్యాయులునర్సయ్య గారు మాట్లాడుతూ ఈ సమ్మర్ సెలవులు కూడా విద్య కొరకు ఉపయోగించు కోవాలని కోరారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వరప్రసాద్ ,కొండయ్య ,నీలకంఠం, తల్లిదండ్రులు ,మాజీ ఎస్ఎంసి చైర్మన్లు షీలా లింగయ్య, కూనబోయిన కుమారస్వామి, ప్రాథమిక పాఠశాల చైర్మన్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

## ఘనంగా పాలకుర్తి లో వాసవి మాత జయంతి వేడుకలు

**పాలకుర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ**

**మహిళ ల ఆధ్వర్యంలో కుంకుమ పూజలు ఒడి బియ్యం కార్యక్రమం**





పాలకుర్తి మే 07 మేజర్ న్యూస్ (సూర్య) వైశాఖ శుద్ధ దశమి రోజునశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని పురస్కరించుకొని పాలకుర్తి ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్ ఆదేశానుసారం పట్టణ శాఖ అధ్యక్షుడు రాపాక రఘు మరియు కార్యవర్గం ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్, గ్రామ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాపాక రఘు మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జీవితం ప్రతి భారతీయునికీ ప్రేరణ. ఆమె అహింసా మార్గం, ధర్మపరాయణత, త్యాగస్వభావం ఇవన్నీ మనకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. వాసవీ మాత దేవత మాత్రమే కాదు, ఆర్యవైశ్య కుల గౌరవమూర్తి కూడా ఆమె చూపిన మార్గం సామాజిక సమతా బోధనకు ఆధారం. ఈ పుణ్యదినాన, మన యువత వాసవీ తత్వాన్ని తెలుసుకుని, సమాజానికి సేవ చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. ఆమె ఆదర్శాలను అనుసరిస్తూ, మన సంస్కృతిని, ధర్మాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. పూజల అనంతరం చివరగా, వాసవి మాత ఆశీస్సులతో అందరి జీవితాలు శాంతిమయంగా, సౌభాగ్యవంతంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు చారగొండ్ల సదానందం,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాగమళ్ళ సోమేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు చిదర జగదీశ్,రాపాక సత్యనారాయణ,తమ్మి కృష్ణమూర్తి, గజ్జి శంకరయ్య బోనగిరి రంగయ్య,బోనగిరి కృష్ణమూర్తి, నంగునూరి రవీందర్,బోనగిరి విద్యాసాగర్, రాపాక విజయ్,చారగొండ్ల శివ,మారం శ్రీనివాస్, అల్లాడి వెంకటేశ్వర్లు, దొడ్డ వెంకటేశ్వర్లు, తమ్మి రాంబాబు,పబ్బ సంతోష్, నంగునూరి మహేష్, రాపాక అనిల్,మాధంశెట్టి భాస్కర్, ఆరూరి రవి,బోనగిరి రమాదేవి, ఇమ్మడి వీరమణి, బొగ్గారాపు దివ్యజ్యోతి, నాగమళ్ళ వనిత,రాపాక రజిత, అల్లాడి వాసవి,అన్నపూర్ణ, మౌనిక మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు, గ్రామ ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మండల మహిళా ఆర్యవైశ్య సంఘం సభ్యులు మరియు మండల యువజన ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.









ఆర్యవైశ్య కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు. దుర్గ అమ్మవారి యొక్క మరొక రూపమే వాసవి మాత

## 250 మంది మహిళలు కుంకుమ పూజలో పాల్గొన్నారు.

మహబూబాబాద్ టౌన్, మే 07, మేజర్ న్యూస్(సూర్య):ఆర్యవైశ్యుల కులదైవం అయిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను బుధవారం వాసవీ మాత జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దక్షిణ భారతదేశంలోని ప్రముఖ దేవత. శక్తి స్వరూపిణి అయిన వాసవి అమ్మవారు శక్తి, ఆరోగ్యం, సంపదకు ప్రతిరూపంగా భక్తులు కొలుస్తారు. ఈ నేపథ్యంలో కన్యకాపరమేశ్వరి దేవాలయాన్ని శోభాయామానంగా అలంకరించారు. ఆలయ అధ్యక్షుడు తాటిపాముల నరసింహుమూర్తి దుర్గాప్రసాద్.కౌశిక్ నాని ఆధ్వర్యంలో భక్తులకు విశాల వసతులు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. అనంతరం వాసవీ మాత కీ పట్టు వస్త్రాలు,నగలతో అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహిళలచే సామూహిక కుంకుమార్చన లో పాల్గొన్నారు.. కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ముఖ్య సలహాదారులు చౌడవరపు మోహన్ రావు.వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ వేమిశెట్టి కిషోర్ కుమార్ సునీత దంపతులు పాల్గొన్నారు. మరియు కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు సోమరత్నశేఖర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చౌడవరపు మోహన్ రావు మంజువాణి.ఇమ్మడి రవికుమార్ గీతారాణి, చోడవరపు సుజాత , శ్రీరంగం కిషోర్ సుభాషిని మరియు వొల్లాల సాయికృష్ణ.రమణ.మురళి. పెనుగొండ నవీన్ అన్ని సంఘాల వారు ఆర్యవైశ్య పెద్దలు సుమారు 1500 పంది పాల్గొన్నారు

# నడికుడలో పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆరాధన వేడుకలు



నడి కూడ మే 7 మేజర్ న్యూస్ సూర్య:శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆరాధన వేడుకలు. బుధవారం నడికూడ మండల కేంద్రంలోని విశ్వ బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు కడి వెండి నరేందర్ చారి ఆధ్వర్యంలో వైభవోపేతంగా నిర్వహించారు. వీర బ్రహ్మేంద్రస్వామి చిత్రపటానికి పూలమాలలు అలంకరించి, వేద పండితుల మంత్రోచ్ఛారాల నడుమ పూజలు చేశారు. అనంతరం స్వామి వారికి పాలకాయలు సమర్పించి, కర్పూర హారతి ఇచ్చి పూజలు చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుడ్ల మల హాల్ రావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎలకంటి రాజు చారి, ఉపాధ్యక్షుడు బెజ్జంకి రాజేందర్ చారి, కార్యవర్గ సభ్యు లు క్రిష్ణాది సాంబయ్య చారి, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్ లో ఘనంగా రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి వేడుకలు.



హసన్‌పర్తి మే 07, మేజర్ న్యూస్ (సూర్య). గ్రేటర్ వరంగల్ 5వ డివిజన్ లోని హనుమాన్ నగర్ ఫేజ్ -1కాలనీలో బుధవారం నోబెల్ అవార్డు గ్రహీత జాతీయ గీత సృష్టి కర్త రవీంద్రనాథ్ ఠాగూర్ 164వ జయంతి ఘనంగా జరిగాయి. సందర్భంగా రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిచారు. బిఆర్ ఎస్ జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జనగణ మన మన భారత దేశ ఔన్నత్యాన్ని గేయ రూపంలో చాటిన విశ్వ కవి, గీతాంజలి రచయిత తొలి నోబెల్ బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మొట్ల మనోహర్, కుమార్ రెడ్డి, మాధారపు ఉదయ్ కిరణ్, రాజ్ కుమార్, వెంకటేష్, రవి కిరణ్, సందీప్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి.

### -మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలి.

### -సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య మే 7.అల్లూరి సీతారామరాజు 101 వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం బయ్యారం మండల బాల్య తండాలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రగతిశీలన జన సంఘం పివైఎల్ మండల అధ్యక్షులు గుడి బోయిన రమేష్ జెండా ఆవిష్కరించగా ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు గిరిజన ప్రజల హక్కుల కోసం జెల్ జమీన్ జంగిల్ ఇజ్జత్ హమారా అంటూ బ్రిటీష్ వాళ్ళ దోపిడికి వ్యతిరేకంగా అడవిలో ఉండే అడవి బిడ్డలతో కలిసి విల్లంబులతో యుద్ధం చేసి బ్రిటిష్ వాళ్ళను తరిమి కొట్టిన వీరుడని అన్నారు. నేడు కేంద్రంలో ఉన్న ఆర్.ఎస్.ఎస్ హిందుత్వ మతోన్మాద బిజెపి ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న అడవులను అనేక రకాల ఖనిజ సంపదను బడా కార్పొరేట్ సంస్థలకు బహుళ జాతి కంపెనీలకు ధారతం చేయడం కోసమే ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజలను గ్రామాల నుండి ఖాళీ చేయించడంలో భాగంగానే బల ప్రయోగం ద్వారా అనిచి వేస్తూ. ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను బూటక ఎన్ కౌంటర్ లో చంపేస్తున్నారని అన్నారు. రాజ్యాంగం ఇచ్చిన పౌర. ప్రజాస్వామిక హక్కులను.జీవించే హక్కులను కాపాడాలని పౌర సమాజం చేస్తున్న విజ్ఞప్తులను కూడా ప్రభుత్వం ఆలోచించడం లేదని అన్నారు. ఆదివాసి ప్రజల హక్కులను హరించిచేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు అల్లూరి పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చింత వెంకన్న, రామచంద్రపు మురళి, బండి ప్రభాకర్, గులోత్ నర్సింగ్, అజ్మీరా వెంకట్రాం, వల్లాల బిక్షం, జాటోత్ రాజు,సూర్య తదితరులు పాల్గొన్నారు.

# హసన్‌పర్తి మండలంలో విదేశీ పాకిస్తాన్, బంగ్లాదేశ్ రోహింగ్యాల అక్రమ వలసదారులపై చర్యలు తీసుకోవాలి.



హసన్‌పర్తి, మే 07, మేజర్ న్యూస్ (సూర్య).భారతీయ జనతా పార్టీ హసన్‌పర్తి మండల శాఖ ఆధ్వర్యంలో, మండల అధ్యక్షులు మారం తిరుపతి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి బుధవారం హసన్‌పర్తి తహశీల్దార్‌కి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66 డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ.. హిందువులపై జరుగుతున్న దాడిని ఖండిస్తూ ప్రస్తుతం దేశ భద్రతా పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, భవిష్యత్తులో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు అక్రమంగా ఉంటున్న వలసదారులను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు

.హసన్పర్తి మండల పరిధిలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాల రోహింగ్యా ముస్లింలు మరియు ఇతర అరబ్ దేశాల నుండి అక్రమంగా చొరబడిన విదేశీయులను గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, వీరి సమాచారాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు అందజేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారపల్లి రామచంద్రారెడ్డి, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి గారు, రైల్వే బోర్డు మెంబర్ మేకల హరిశంకర్, మాజీ ఎర్రగట్టు దేవస్థానం చైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు గుర్రాల చంద్రమౌళి,మండల ఉపాధ్యక్షులు బలగని రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు కోయేడ రాజు, శంకర్, మహిళా మోర్చా నాయకులు ఉమాదేవి, సీనియర్ నాయకులు గంట సత్యం, మట్టెడ సుమన్, రాజేందర్, రమేష్, తిప్పన్న, శ్రీనివాస్,రవి, మండల పదాధికారులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# రామాలయంలో ప్రత్యేక పూజలు చేసిన బీజేపీ నేతలు






### - తెలంగాణలో ఉన్న పాకిస్తానీలను ఈ రాష్ట్రం నుండి పంపించాలి

### - ర్యాకం శ్రీనివాస్ బిజెపి మండలాధ్యక్షుడు

కమలాపూర్ మే 07 మేజర్ న్యూస్ సూర్య :- తెలంగాణ రాష్ట్రం నుండి పాకిస్తానీయులను పంపించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ కమలాపూర్ మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కమలాపూర్ మండల ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ పహాల్గం లో తీవ్రవాదులు భారతీయులను విచక్షణారహితంగా కాల్పులు జరిపి ప్రాణాలు తీశారని అన్నారు. ఉగ్రవాదుల చర్యతో భారత ప్రభుత్వం దేశంలో ఉన్న పాకిస్తానీ దేశీయుల వీసాలను రద్దు చేసి వారి దేశానికి వెళ్లవలసిందిగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందనీ గుర్తు చేశారు. భారతదేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లో పాకిస్థానీయులను ఆయా రాష్ట్రాలు వారి దేశానికి పంపడం జరిగిందనీ తెలంగాణ ప్రభుత్వం మొద్దు నిద్ర వహిస్తూ వారి గడువు ముగిసిన కూడా పాకిస్తానీలను వారి దేశానికి పంపడంలో విఫలమైందని అన్నారు. వెంటనే ఈ రాష్ట్రంలో ఉన్న పాకిస్తానీలను వారి దేశానికి పంపేలా చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా ఆపరేషన్ సిందూర్ విజయంతం కావటం తో స్థానిక రామాలయం లో బీజేపీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాబోయే యుద్ధంలో పాకిస్తాన్ మీద భారత్ గెలవాలని ప్రధాని నరేంద్ర మోడీ కి, సైనికులకు శక్తిని ప్రసాదించాలని ఆ దేవుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తుమ్మ శోభన్ బాబు, కనుకుంట్ల అరవింద్, భూపతి ప్రవీణ్, ఇనుగాల రత్నాకర్, మౌటం రమేష్ బాబు, మౌటం శ్రీనివాస్, గొర్రె మధుసూదన్ రెడ్డి, కొలను రాములు, మౌటం అశోక్, మండ అశోక్, పాక కుమారస్వామి,తూర్పటి భాస్కర్,కటమాండు రాజేశ్వర్ రావు, ఆముదాపురం రామారావు, మౌటం జై శంకర్, వరికొలు రాజేందర్,నాసాని రాజు, గుర్రం సురేష్, మేడిపల్లి రాజు, పుస్కూరి రాంబాబు,చిట్టీ సుందరయ్య, దండబోయిన శ్రీనివాస్, పోతిరెడ్డి శంకర్,మేకల ఓదెలు, పిసాల రవీందర్, శనిగరం సంపత్, చందర్ సింగ్,జెర్రి పోతుల రవి, గోల్కొండ బిక్షపతి,రావుల ఆకాష్,పుల్లా సంజీవ్, శనిగరపు ఆనందం, ఒస్కుల రత్నం తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



తరిగొప్పుల మే 7 మేజర్ న్యూస్ సూర్య తరిగొప్పుల మండల కేంద్రంలోని భాషబోయిన రాజు అనారోగ్యంతో మృతిచెందగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి మరియు టిఆర్ఎస్ నాయకులు బుధవారం రోజున ఆర్థిక సాయం అందించారు అధికార ప్రతినిధి చిలువేరు లింగం 25 కేజీల బియ్యం మాజీ ఎంపీటీసీ తాళ్ల పెల్లి పోశయ్య 2500 రూపాయలు మాజీ ఎంపీటీసీ జుమ్లాల్ 2000 మాజీ సర్పంచ్ 15 కేజీల నూనె 25 కిలోల బియ్యం బుస యాదయ్య 2000 రూపాయలు మృతుని కుటుంబానికి అందించారు ఈ కార్యక్రమంలో మైపాల్ రాజారాం సురేందర్ కొమురయ్య సంపత్ మొగిలి రాజయ్య యాదయ్య సత్తయ్య సారయ్య రవి కనకరాజు రాజు సోషల్ మీడియా కన్వీనర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం..



కేసముద్రం, మే 7:శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,వైశాఖ మాసం,వసంత రుతువు శుక్ల దశమి బుధవారం రోజున కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన మహోత్సవ పూజా కార్యక్రమాలు కన్నుల పండువగా నిర్వహించారు.ఈ సందర్భంగా గణపతి పూజ, పుణ్యవచనం, పంచబ్రహ్మ ఆహ్వానం, బ్రహ్మంగారి పూజ,జీవ సమాధి,జండా ఆవిష్కరణ,మంగళ హారతి నిర్వహించి అన్న ప్రసాదం కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి భోజన పల్లి సత్యనారాయణ, మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రామడుగు వెంకటాచారి,తంగళ్ళపల్లి భాస్కరాచారి, బోగోజు వేణు గోపాల చారి, శ్రీరామోజు జగదీశ్వర చారి, ఆరెందుల ప్రభాకరాచారి,భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం



పెద్దవంగర, మే 7, (సూర్య న్యూస్)పెద్దవంగర మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ కమిటీ హాల్ నందు శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాన్ని బోగోజు రత్నం ఇలా చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెద్దవంగర మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు తంగళ్ళపల్లి మల్లికార్జున చారి జెండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో బోగోజు కాంతాచారి, తంగళ్ళపల్లి రమేష్, భీష్మాచారి, యాకేశ్వర చారి, నరేంద్ర చారి, సతీష్, రాజేష్, సాగర్, రామగిరి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం లు ఏడ పంచిర్రు





**- ఇందిరమ్మ ఇళ్ల పై మాట్లాడే అర్హత బిఆర్ఎస్ నాయకులకు లేదు**

**- కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం**

**- ఇష్టం వచ్చినట్లు మాట్లాడితేనే ఎమ్మెల్యే ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టారు**

**- పేదలకే ఇందిరమ్మ ఇళ్లు**

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రవీందర్,కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చరణ్ పటేల్**

కమలాపూర్ మే 07 మేజర్ న్యూస్ సూర్య :- బిఆర్ఎస్ పదేళ్ల పాలన లో ఎక్కడైనా డబుల్ బెడ్ రూం ఇళ్లను పేదలకు పంచారా అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తౌటం రవీందర్, మాజీ మండల అధ్యక్షుడు చరణ్ పటేల్ ప్రశ్నించారు. బుధవారం కమలాపూర్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాలులో పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్ళను ఇస్తుందని ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో ఎలాంటి అవకతవకలు లేవని అన్నారు. పూటకో మాట మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు పబ్బం గడుపుతున్నారని ప్రజలలో ఉనికిని కాపాడుకోవడం కోసం మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలన పేరుతో గ్రామాలలో గ్రామసభ నిర్వహిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు ఇందిరమ్మ ఇల్లు, ఉచిత కరెంటు, మహిళలకు ఫ్రీ బస్సు, భూ భారతి, రేషన్ కార్డులు వంటి పథకాలను అమలు చేస్తుందని అన్నారు. గ్రామ సభల ద్వారా వచ్చిన జాబితాను తీసుకొని అధికారులు ఇంటింటికి వెళ్తూ సర్వే నిర్వహించి అందులో వారికి ఆర్థిక స్థితిగతులు బట్టే పేద ప్రజలకు తుది జాబితాలో ఎల్1, ఎల్2, ఎల్3 విభాగాలు గా చేసి అవకాశం ఇస్తారని తెలిపారు. ఎక్కడ కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారుల మిద ఒత్తిడి తెచ్చి వారి బంధువులకు ఇందిరమ్మ ఇలు ఇప్పించుకోలేదని దిని పై కాంగ్రెస్ పార్టీ నాయకులు గా మేము బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. అధికారులు నిష్పక్షపాతంగా,స్వేచ్చగా సర్వే నిర్వహిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. పదేళ్ల పాలనలో ఒక్క నిరుపేదకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇవ్వకపోగా నిధులు పూర్తిగా దుర్వినియోగం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క రేషన్ కార్డు ఇవ్వని పార్టీ నా మాపై బురదజల్లేది అంటూ విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నిస్తున్న వారికి ఒకటే సమాధానం చెపుతున్నాం గ్రామాల్లో జనాభా దామాషా ప్రకారం ఎస్సీల జనాభా,బీసీ ల జనాభా లెక్కల ప్రకారం వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల కేటాయింపు కోసం మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం వేచి చూస్తుందని అన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్,మాజీ ఎంపీపీ మాట్ల రమేష్,మాజీ సర్పంచ్ లు రాజీ రెడ్డి, కెత్తె రవి సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, పోడేటి బిక్షపతి, కొండ తిరుపతి, కృష్ణమూర్తి, వాసాల శ్రీనివాస్, నాంపల్లి ప్రభాకర్,తడక శ్రీకాంత్,మనీష్, లింగయ్య, వెంకట్, శనిగరపు రమేష్, మారపల్లి మహేష్, పుల్ల శోభన్ బాబు, రోహిత్, కృష్ణ, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ భద్రత వారోత్సవాలు



**ప్రతి రైతు విద్యుత్ పై అవగాహన కలిగి ఉండాలి, ఏడిఈ చలపతిరావు,**

పెద్దవంగర, మే 7, (సూర్యా న్యూస్)ప్రతి రైతు విద్యుత్ పై కనీస అవగాహన కలిగి ఉండాలని ఏడిఈ చలపతిరావు అన్నారు. విద్యుత్ భద్రత వారోత్సవాలలో భాగంగా బుధవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ పరిధిలోని రైతులకు మరియు ఎన్పీడీసీఎల్ సిబ్బందికి భద్రత మరియు విద్యుత్ ప్రమాదాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏ డి ఈ చలపతిరావు ఏఈ రమేష్ బాబుతో కలిసి కరపత్రాలను, వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏడీఈ చలపతిరావు మాట్లాడుతూ విద్యుత్ వినియోగించే రైతులు మరియు వినియోగదారులు విద్యుత్ మరమ్మత్తు పనులు చేస్తున్నప్పుడు తప్పకుండా భద్రతా సూత్రాలను పాటించి, తమ యొక్క విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. వ్యవసాయ క్షేత్రాల వద్ద మరియు ఇంట్లోనూ విద్యుత్ సమస్యలు ఉంటే స్వతహాగా చేసుకోకూడదని, అలా చేసుకోవడం వలన ఎంతోమంది ప్రాణాల కోల్పోవాల్సి వచ్చిందని హితబోధ చేశారు. విద్యుత్తు పనులు చేస్తున్నప్పుడు ప్రతి ఒక్కరు తప్పకుండా సేఫ్టీ పరికరాలను వినియోగించాలని, నిరంతర విద్యుత్ కొరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఎక్కడైనా విద్యుత్ సమస్య ఏర్పడితే వెంటనే సమాచారం అందించినట్లయితే తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ మనోహర్, లైన్ ఇన్స్పెక్టర్లు, అసిస్టెంట్ లైన్మెన్లు రవికుమార్, పవన్ కళ్యాణ్, కట్టర్ల పుల్లయ్య, హరీష్, పాషా, అశోక్ మరియు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విలువలను కాపాడుతూ మనమంతా ఒకటేనని చాటుదాం

## డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్



నెల్లికుదురు మే 7 మేజర్ న్యూస్(సూర్య) అత్యంతపవిత్ర గ్రంథంగా భావించేరాజ్యాంగాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడుతూ మనమంతా ఒక్కటేనని చాటుదామనిడిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ అన్నారు.బుధవారం మండలంలోని బ్రాహ్మణ కొత్తపెల్లి,దుర్గ భవాని తండా,వస్త్రం తండా, మదనతుర్తిగ్రామాలలో మండల పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ అధ్యక్షతనజై భీమ్ జై బాపు జై సంవిధాన్ లో భాగంగాగ్రామాలలో ర్యాలీ తీసిరాజ్యాంగ విలువలను కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరంబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులుబాలాజీ నాయక్ మాట్లాడుతూ వివిధ పార్టీలు కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని,ఏ అభివృద్ధి పనైనా పథకం అయినా ప్రారంభమైంది కాంగ్రెస్ పార్టీతోనేనని,స్వాతంత్ర పోరాటంలోబ్రిటిష్ వారికి ఎదురు తిరిగినపార్టీ కాంగ్రెస్ అనిగుర్తు చేశారు.ప్రతి ఒక్కరురాజ్యాంగం విలువలకు గౌరవం ఇస్తూ కులమత వర్ణ భేదాలు లేకుండాఅందరూ సమానత్వంగా జీవించాలని అన్నారు.ఈ కార్యక్రమంలోమాజీ జడ్పీటీసీ వెంకటేశ్వర్లు, వాలబోజువెంకటేశ్వర్లు, నాలామాస శ్రీనివాస్, పెరుమాళ్ళ గుట్టయ్య, జెల్ల వెంకటేష్,యండి మోలానా, పెరుమాళ్ళ మల్లేశం, కొప్పు శ్రీనివాస్,గుగులోతు రాము,యూత్ నాయకులు రాజేష్,బొల్లు లింగమూర్తి, జెల్ల ఉపేందర్, గ్రామ శాఖ అధ్యక్షులుపిట్టల మురళి,లాలు,గూగులోతు రమేష్,కొప్పు జనార్ధన్,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీరుకుళ్ళ గ్రామంలో ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవం





ఆత్మకూరు మే 07, మేజర్ న్యూస్ (సూర్య): శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 332 ఆరాధన మహోత్సవం బుధవారం ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. తొలుత వీరబ్రహ్మేంద్రస్వామికి హెూమయజ్ఞాదులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు . విశ్వబ్రాహ్మణ కుల బాంధవులు కార్యక్రమాన్ని ఆధ్యాంతం తిలకించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ మహెూత్సవానికి విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదాన్ని పొనుగోటి ప్రభాకర చారి ఉమాదేవి దంపతులు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు సలేంద్ర వినోద్ ఆచార్య, ఉపాధ్యక్షులు ఉప్పునూతల అన్నమాచారి ,కోశాధికారి పొనుగోటి శ్రీనివాస్ చారి, కార్యవర్గ సభ్యులు పొనుగోటి సత్యనారాయణ ,ఉప్పునూతల కోటిలింగాచారి, పొనుగోటి కోటిలింగాచారి, రాజేశ్వర చారి, ఉప్పునూతల వీరాచారి, ఉప్పునూతల నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి



## పార్టీ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా పనిచేయాలి

## ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలి

## పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పెద్దవంగర, మే 7, (సూర్య న్యూస్)రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థులే గెలవాలని, మన సత్తా ఏంటో నిరూపించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం పెద్దవంగర మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా ఏంటో చూపెట్టాలని, ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేస్తేనే పదవులు వరిస్తాయని దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాయమాటలతో ప్రజలను మోసపూరిత హామీలతో నయవంచన చేస్తూ కాలం గడుపుతుందని, బిఆర్ఎస్ యువ నాయకులు వీటన్నింటిని తిప్పికొడుతూ ప్రజలకు వివరిస్తూ దగ్గర కావాలని, కెసిఆర్ పాలనకు రేవంత్ పాలనకు తేడా ఏంటో ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని, ఇకనుండి ఏ ఎలక్షన్ లో నైనా బిఆర్ఎస్ అభ్యర్థులే గెలిచేలా ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు.



అనంతరం మండల కేంద్రంలోని ఐకెపి వద్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా దయాకర్ రావు అకాల వర్షానికి తడిసి ముద్దయిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో కాంటాలు నత్తనడకన సాగుతున్నాయని, రోజుల తరబడి రైతులు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇదేనా కాంగ్రెస్ ప్రజా పాలనకు నిదర్శనం అని ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీళ్లు అందించడంలో విఫలం, ధాన్యం కొనుగోలు చేయడంలో విఫలం, రైతులకు బోనస్ చెల్లించడంలో విఫలం, కరెంటు ఇవ్వడంలో విఫలం, రైతుబంధు ఇవ్వడంలో విఫలం, రుణమాఫీ చేయడంలో విఫలం, వరంగల్ డిక్లరేషన్ అమలు చేయడంలో విఫలం, సాగు, తాగునీళ్లు అందించడంలో విఫలం, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే విఫలం, విఫలం,, విఫలం,,, అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బిఆర్ఎస్ కెసిఆర్ హయాంలో ధాన్యం కొనుగోలు చేసిన పది రోజులలోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేవని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కాంటాలకే దిక్కు లేదని, రైతులపై నిర్లక్ష్య వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికి అక్కడ ఎండగట్టాల్సిన సమయం ఆసన్నమైందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మాజీ చైర్మన్ గాంధీ నాయక్, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ సీనియర్ నాయకులు రామచంద్రయ్య శర్మ, పాలకుర్తి యాదగిరి రావు,శ్రీరామ్ సుధీర్, కూతురు అనుదీప్, మైలపాక అనిల్, చిలుక బిక్షపతి, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి పురుషుల సంఘం సిల్వర్ జూబ్లీ వేడుకలు



భీమదేవరపల్లి, మే 07(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో పురుషుల సంఘం 1 సిల్వర్ జూబ్లీ వేడుకలు బుధవారం అధ్యక్షుడు సల్పాల సురేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. సంఘం 130 మందితో ప్రారంభమై నేటి వరకు 450 సభ్యులతో రూ.1.30 లక్షల లావాదేవీలలో నడుస్తున్నట్లు తెలిపారు. కుటుంబ అవసరాలకు, స్వయం ఉపాధి కోసం రుణాలు కావాలంటే ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే రుణాలు మంజూరు చేస్తూ కుటుంబ అవసరాలకు, వ్యవసాయ పనులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సభ్యులు చనిపోతే దహన సంస్కరణలకు రూ. 45 వేలు అందజేస్తున్నారని, అనారోగ్యంతో మృతి చెందితే రూ.70వేలు, ప్రమాదంలో చనిపోతే రూ.2లక్షలు ఇస్తూ మృతుల కుటుంబాలకు అండగా సంఘం నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో సహా వికాస డిఓ సుమలత, సమితి అధ్యక్షులు జాన ప్రవీణ్, నరాల తిరుపతి రెడ్డి, సమితి ఘనకులు బిక్షపతి, రాజ్ కుమార్, సంఘ సభ్యులు ఉపాధ్యక్షులు నాయిని శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు మేకల బిక్షపతి, బోనాల దేవేందర్, అప్పని రవీందర్, ఓదేలు, సారయ్య, వేణు, రాజు, శ్రీను, రాకేష్, కుమార్, అశోక్ పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఛలో పాలకుర్తి సభను జయప్రదం చేయండి

## తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక

## మండల అధ్యక్షులు కత్తుల సుధాకర్

దేవరుప్పుల మే 07 మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షను సాధించుట కొరకు చలో పాలకుర్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక దేవరుప్పుల మండల అధ్యక్షులు కత్తుల సుధాకర్ ఉద్యమకారులకు పిలుపునిచ్చారు. బుధవారం దేవరుప్పుల మండల కేంద్రంలో కత్తుల సుధాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలను సాధించుట కొరకు మే 25వ తేదీన పాలకుర్తి మండల కేంద్రంలోని జనగామ రోడ్ లో గల శుభం ఏసి ఫంక్షన్ హాల్ లో సభ నిర్వహించడం జరుగుతుందని ఛలో పాలకుర్తి కరపత్రాన్ని ఉద్యమకారులతో కలిసి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛలో పాలకుర్తి సభకు మండలంలోని అన్ని గ్రామలకు చెందిన తెలంగాణ ఉద్యమకారులు, మేధావులు, విద్యార్థులు అందరు పాల్గొన్ని విజవంతం చేయాలని కోరారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారుల



ఆకాంక్షల సాధనకై ఉద్యమిద్దాం.. ప్రజా ఆకాంక్షలకై ఉద్యమిద్దాం.. అమరులను స్మరిద్దాం.. అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ మూల ప్రభాకర్ పొలాస సోమయ్య వీరన్న రాములు శ్రీను మహేష్ గేమ బీమ్లా నరేష్ నర్సింహా నాయక్ కిషన్ మహేష్ రామ్ తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

### ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

### - దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్






దేవరుప్పుల మే 07 మేజర్ న్యూస్ (సూర్య):జనగామ – సూర్యాపేట జాతీయ ప్రధాన రహదారి దేవరుప్పుల మండల పరిధిలో పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు రహదారులపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్ ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. అందులో భాగంగా బుధవారం మండల పరిధిలోని గతంలో ఎక్కువగా ప్రమాదాలు జరిగిన ప్రదేశాలు ఎమ్ఎన్ఆర్ గార్డెన్స్, చింతబావి తండా, గొల్లపల్లి ఎక్స్ రోడ్ లను గుర్తించి వాహనదారులను అప్రమత్తం చేయడానికి అక్కడ ప్రమాదలు పునరావృతం కాకుండా ఉండడానికి ప్రమాదాలు జరిగే జోన్ లని తెలియడానికి హెచ్చరిక బోర్డులను అమర్చడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా మండల కేంద్రంతో పాటు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ మసూద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ములుకనూరు మహిళా డెయిరీ లో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం




భీమదేవరపల్లి, మే 07(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ములుకనూరు మహిళా డెయిరీ లో వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా . రుబీనా డెయిరీ మహిళ సభ్యులందరికీ క్యాన్సర్ వ్యాధి ప్రారంభ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన చికిత్స తీసుకోవడంతో ప్రాణాలను కాపాడుకోవచ్చని సూచించారు. మహిళలు ఆరోగ్యం పై దృష్టి సారించి, స్క్రీనింగ్ ద్వారా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో మేలు అని వివరించారు. ప్రతి మంగళవారం వంగర ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే ఆరోగ్య మహిళ ప్రోగ్రాం ను మహిళలందరూ వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీ డీ ప్రోగ్రాం ఆఫీసర్ డా. అహ్మద్, డెయిరీ అధ్యక్షురాలు ధనశ్రీ, డా. రెహమాన్, సూపర్వైజర్ వాణి, ఆశా వర్కర్లు శ్యామల, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వంమావోయిస్టులతో బేషరతుగా శాంతి చర్చలు జరపాలి



కొత్తగూడ 07 (మేజర్ న్యూస్ (సూర్య) ఆపరేషన్ కగారు పేరుతో ఆదివాసి ప్రజల హననాన్ని వారిపై జరుగుతున్న అత్యాకాండను వెంటనే నిలిపివేయాలని కర్రెగుట్ట చుట్టూ మోహరించిన కేంద్ర బలగాలు వెంటనే వెనక్కి పోవాలని కోరుతూ వామపక్ష పార్టీల పిలుపులో భాగంగా బుధ వారం రోజున కొత్తగూడ మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ అధ్యక్షతన తుడుందెబ్బ, సంక్షేమ పరిషత్, సిపిఐ ఎంఎల్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో ఆపరేషన్ కగారును వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ మండల కార్యదర్శి బూర్క బుచ్చి రాములు, తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల రాము, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు లు మాట్లాడుతూ నరేంద్ర మోడీ బిజెపి కేంద్ర ప్రభుత్వం వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, కర్రెగుట్ట చుట్టూ మోహరించిన కేంద్ర బలగాలను వెంటనే వెనక్కి రావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ డిమాండ్ చేస్తున్నాం. మద్యభారతంలో ఆదివాసి ప్రజల హననాన్ని వారిపై జరుగుతున్న బూటకపు ఎన్కౌంటర్లని వెంటనే ఆపాలని వారు అన్నారు.మద్య భారత ప్రాంతంలో ఉన్న విలువైన ఖనిజ నిక్షేపాలను సహజ వనరులను బహుళ జాతి సామ్రాజ్యవాద కంపెనీలకు కట్టబెట్టడం కోసం ఈరోజు అమాయక ఆదివాసి ప్రజలపై కేంద్ర బలగాలతో తీవ్రమైన నిర్బంధకాండం కొనసాగిస్తూ వారు జీవించే హక్కును కాలరాసే విధంగా చేస్తున్న కేంద్ర ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని వారు కోరారు. ఇప్పటికైనా బిజెపి కేంద్ర ప్రభుత్వం భేషరతుగా మావోయిస్టులతో శాంతి చర్చలను జరపాలని, ఆపరేషన్ కగారును ఆపాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఇడంపాక శ్రీశైలం, గజ్జి సోమన్న, యాదగిరి యుగంధర్, పసునూరి రాజమల్లు,తాళ్ల పెల్లి ప్రభాకర్,ఈసం రామస్వామి, ఈక రవి,తుడుందెబ్బ, సంక్షేమ పరిషత్ నుండి మండల అధ్యక్షులు పూనెం సందీప్, కార్యదర్శి మల్లెల సారయ్య, బి ఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్ భూపతి తిరుపతి, హస్తం ఎల్లయ్య, పిడబోయిన వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు లో ప్రారంభమైన శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు








### - వేద పండితుల పర్యవేక్షణలో వేదమంత్రోత్సవాలతో

### - వారం రోజులపాటు ఉత్సవాలు

– – ఆత్మకూరు మే 07 మేజర్ న్యూస్( సూర్య): కోరి కొలిచే భక్తులకు కొంగుబంగారమైన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభోత్సవం అయ్యాయి. బుధవారము ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో ఉదయం వేద పండితులు ఆరుట్ల మాధవ మూర్తి పర్యవేక్షణలో గణపతి పూజ, శ్రీ సీతారామచంద్ర స్వాములకు అభిషేకాలు, రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామికి వేదమంత్రోత్సవాలతో అభిషేకాలను నిర్వహించారు. దీనితో ఉత్సవాలను ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల మాధవ మూర్తి లాంచనంగా ప్రారంభించారు. తొలి పూజను జర్నలిస్టులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మాధవమూర్తి మాట్లాడుతూ ప్రతిరోజు విశేషమైన పూజలు, ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించబడుతాయని ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు కోరిన కోరికలు నెరవేరుతాయి అన్నారు. గత సంవత్సరం ఉత్సవాల్లో పాల్గొన్న భక్తుల అందరికీ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి అనుగ్రహముతో వారి కోరిన కోరికలు నెరవేరాయన్నారు. సంతానం లేని వారికి సంతానము, విద్యార్థులు పోటీ పరీక్షలు రాణించడంతోపాటు ర్యాంకులు సాధించారు. పెళ్లి కాని వారికి పెండ్లి జరగడంతో పాటు సకల శుభాలు చేకూరుతాయన్నారు. వెయ్యి సంవత్సరాల నుంచి పూజలు అంటుకుంటున్న ఈ దేవాలయంలో ఆ భగవంతుడు కొలువై ఉన్నాడని భక్తిశ్రద్ధలతో పూజలు చేసిన వారికి తప్పకుండా నెరవేరుతాయి అన్నారు.

# అకాల వర్షంతో నేల రాలిన మామిడి



పాలకుర్తి మే 07(మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి మండలంలోని విస్నూర్ గ్రామానికి చెందిన అడ్డురి మాధవ రావు మామిడి తోట 4 ఎకరాల్లో మామిడికాయలు సోమవారం రాత్రి కురిసిన ఆకాల వర్షానికి నేలరాలాయి. ఈదురు గాలులకు మామిడి తోట కాయ కోసే దశకు వచ్చేసరికి కాయలు నేలపాలు కావడంతో సుమారు రూ.2 లక్షల నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఆర్టికల్చర్ అధికారులు, వ్యవసాయ అధికారులు మామిడి తోటను పరిశీలించి నష్టపరిహారం ఇచ్చి తమను ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నాడు.

# వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.97,143




పాలకుర్తి మే 07 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.97,143 వచ్చినట్లు ఈఓ సల్వాది మోహన్ బాబు తెలిపారు. 2025 మార్చి 21నుంచి 2025 మే 07 వరకు భక్తులు హుండీలో సమర్పించిన కానుకలు,48 రోజుల ఆదాయాన్ని బుధవారం ఆలయం లో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉప్పలమ్మ టెంపుల్ ఈవో కేకే రాములు పర్యవేక్షణలో లెక్కించారు. హుండీ లెక్కింపులో జూనియర్ అసిస్టెంట్ ఓం ప్రకాష్,రమేష్,ఆలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మనస్థాపనతో పురుగుల మందు తాగి వృద్ధురాలు ఆత్మహత్య

నడికుడ మే 7 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండలం నర్సక్కపల్లి అంబేద్కర్ కాలనీకి చెందిన కోడెపాక ఐలమ్మ మంగళవారం ఉదయం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం జరిగింది. హుటాహుటిన కుటుంబ సభ్యులు పరకాల ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా బుధవారం సాయంత్రం మృతి మృతి చెందడం జరిగింది . పోలీసుల కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ఇటీవల ఐలమ్మ సారయ్యల దంపతుల కుమారుడి వివాహం జరగగా ఆనాటి నుండి నేటి వరకు కుమారుడు పెళ్లి కావడం జరిగింది నాకు బంగారు పుస్తెలు చేయించాలని మొరపెట్టుకుంటే భర్త డబ్బులు లేవు కొన్ని రోజుల తర్వాత చేయిస్తానని చెప్పేసరికి మనస్తాపం చెందిన ఐలమ్మ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

## మద్యానికి బానిసై ఒకరు ఉరివేసుకొని ఆత్మహత్య



నడికూడ మే 7 మేజర్ న్యూస్ సూర్య:నడికుడ గ్రామానికి చెందిన బందారి శ్రీను వయస్సు 37 వృత్తి పాలేరు పని చేస్తూ జీవనం కొనసాగిస్తూ ఉండేవాడు. 9 సంవత్సరాల క్రితం శ్రీనుకు శైలజ తో వివాహం జరగగా ఇద్దరు కుమారులు కలరు. గ్రామానికి చెందిన ఒకరి దగ్గర పాలేరు పనిచేస్తానని డబ్బులు తెచ్చుకొని తాగుడుకు బానిసై ఆరు నెలలుగా పాలేరు పనికి వెళ్లక జులాయిగా తిరుగుతూ ఉంటే భార్య శైలజ పది రోజుల క్రితం మందలించి తల్లిగారింటికి వెళ్లడంతో మద్యం మత్తులో మంగళవారం ఇంటి దూలానికి ఉరి వేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం జరిగిందని చుట్టుపక్క వారు చెప్పడంతో మా తల్లి గారి తండ్రి గారిని తీసుకొని వచ్చి చూసేసరికి నా భర్త చనిపోయి ఉన్నాడని నా భర్త మృతికి ఎలాంటి అనుమానాలు లేవు అని భార్య శైలజ పరకాల పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయడం జరిగింది వారి ఫిర్యాదు మేరకు పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన వ్యవసాయ శాఖ అధికారులు...

కేసముద్రం ,మే 7 ,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి ఎం. విజయనిర్మల కేసముద్రం మండల వ్యవసాధికారి బి. వెంకన్నతో కలిసి బుధవారం కేసముద్రం మండలంలోని పలు ఎరువులు, విత్తనాలు దుకాణాలను తనిఖీ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి డీలరు విధిగా ఎరువుల రిజిస్టర్, పీ ఓ ఎస్ స్టాక్ బ్యాలెన్స్, గోదాం బాలెన్స్ సమానంగా ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు. ఎరువులకు సంబంధించిన కంపెనీ ఓ ఫామ్ లు తప్పనిసరిగా,ఎరువుల లైసెన్స్ యందు నమోదు చేసుకోవాలని వారు సూచించారు.ఎరువులకు సంబంధించిన బిల్ బుక్కులు,స్టాక్ రిజిస్టర్లు, ఇన్వెస్ట్ స్టాక్ బోర్డు విధిగా మెయింటైన్ చేయాలని వారు సూచించారు. విత్తనాల, ఎరువుల, నిలువలను ఎప్పటి కప్పుడు మండల వ్యవసాయ అధికారి కి తెలియజేయాలని లేని యెడల ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం, విత్తన చట్టం 1966 ప్రకారం చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు.విత్తనాలకు సంబంధించి ప్రతి డీలరు కంపెనీ ప్రిన్సిపల్ సర్టిఫికెట్లను మెయింటైన్ చేయాలని వారు సూచించారు.ఎండలు ఎక్కువగా కొడుతున్నందు న 100 మిల్లీమీటర్ల వర్షపాతం రెండుసార్లు పడిన తర్వాత మాత్రమే విత్తనాలు విక్రయించాలని సూచించారు. రైతులు తొందరపడి



ఎండలు అధికంగా ఉన్నప్పుడు పొడి దుక్కిలో పత్తి విత్తనాలు వేసినట్లయితే జెన్యూ స్వచ్ఛత, జర్మినేషన్ దెబ్బతిని దిగుబడి,మొలక శాతం తగ్గే అవకాశం ఉంది కాబట్టి వంద మిల్లీమీటర్ల వర్షపాతం రెండు సార్లు పడిన తర్వాత మాత్రమే విత్తనాలు వేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా దుకాణాల ఎరువుల యజమానులు, మండల వ్యవసాధికారి కేసముద్రం బి.వెంకన్న పాల్గొన్నారు.

# కలెక్టర్, డిఈఓ లను సన్మానించిన ఎమ్మెల్సీ



మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి,మే 7,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లావిద్యాశాఖాధికారి రవీందర్ రెడ్డి లను ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు సన్మానించారు. పదవతరగతి ఫలితాల్లో రాష్ట్రంలోనే మహబూబాబాద్ జిల్లా ప్రథమస్థానం సాదించిన నేపధ్యంలో అంతటి ఘనవిజయం సాధించడంలో తమదైన కీలకపాత్ర పోషించా రని వారిని అభినందించారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి..



- అంబేద్కర్ పేరు పై విరాళాలు నిలిపివేయాలి
- కుల మతాలకు అతీతంగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేస్తాం..
- అంబేద్కర్ పేరుతో వసూళ్లకు పాల్పడితే వారిపై చర్యలు తప్పవు
- ఆత్మకూరు అంబేద్కర్ యువజన సంఘం

ఆత్మకూరు మే 07 , మేజర్ న్యూస్ (సూర్య): విశ్వ రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కుల మతాలకు అతీతంగా కొనసాగించాలని ఆత్మకూరు అంబేద్కర్ సంఘం నాయకులు అన్నారు.బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో కొందరి దళిత నాయకుల సమక్షంలో ఎవరి ప్రమేయం లేకుండా వేసిన అంబేద్కర్ సంఘం కమిటీని రద్దు చేస్తున్నామని అంబేద్కర్ సంఘానికి అధ్యక్షులు ఎవరు లేరని అంబేద్కర్ సంఘం నాయకులు తేల్చిచెప్పారు. ఆత్మకూరు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు సరిపోను డబ్బులు సమకూర్చామని సంఘ నాయకులు మంద రవి,బరుపట్ల కిరీటి,సంగె మహేందర్ తెలిపారు. ఇకనుంచి అంబేద్కర్ విగ్రహం అడ్డుపెట్టుకొని వసూళ్లకు పాల్పడితే ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటామని సంఘ నాయకులు అన్నారు.గతంలో అంబేద్కర్ విగ్రహం పేరు పై జమచేసి నగదును స్వాధీనం చేసుకుంటామని వీలైనంత త్వరగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కారణ చేస్తామని అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ పూర్తి అయ్యే వరకు బరుపట్ల కిరీటి,నత్తి చందర్,తనుగుల సందీప్,మంద చంద్ర మోహన్,బరుపట్ల అయోధ్య,కొమ్ముల శ్రావణ్,కోగిల కోర్నెల్,కొందరి సంఘ నాయకులు బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మాజీ సర్పంచ్ నాగెల్లి సామెల్,అంబేద్కర్ సంఘం నాయకులు తనుగుల సాయి కుమార్,తనుగుల రఘు,తనుగుల సురేష్,బరుపట్ల రమేష్,తనుగుల రవి,సంజీవ,నాగరాజు,సంపత్,మంద రాజు,మంద రవి,తనుగుల శంకర్,పెరుమాండ్ల ప్రభాకర్,పెరుమాండ్ల శ్రీనివాస్,పెరుమాండ్ల శివ ,తనుగుల ఆనందం,జన్ను కోటి,నత్తి వెంకట్,తదితరులు పాల్గొన్నారు ...

### ఆపరేషన్ సింధూర్ దేశానికే గర్వకారణం

### భారత సమాజంలో వీరత్వాన్ని నింపిన త్రివిధ దళాధిపతులకు కృతజ్ఞతలు

### తెలంగాణ రాష్ట్ర యువజన నాయకులు నీలారపు శ్రీపాల్ యాదవ్



దేవరుప్పుల మే 07 మేజర్ న్యూస్ (సూర్య):పాక్ ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరుతో ప్రతి దాడులు చేయడం హర్షణీయమని తెలంగాణ రాష్ట్ర యువజన నాయకులు నీలారపు శ్రీపాల్ యాదవ్ అన్నారు. ఇది దేశానికి గర్వకారణమని పేర్కొంటూ.. భారత సైన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాలుగా సహనం.. సహనం.. మితిమీరిన సహనంతో చేతులు కట్టేసిన సమస్త భారత్‌కు ఆపరేషన్ సింధూర్‌తో తిరిగి భారత సమాజంలో వీరత్వాన్ని నింపిన మన సాయుధ బలగాల దృఢ సంకల్పం ధైర్యసాహసాలను చూసి గర్విస్తున్నానని ఆయన అన్నారు. కవ్వింపులకు పాల్పడితే చూస్తూ ఊరుకున్నాం దాడులు చేస్తే సహించాం కానీ కళ్లెదుటే కట్టుకున్న వాళ్లను కాల్చి దిక్కున చోట చెప్పుకోమంటే ఏడుస్తూ ఎలా ఊరుకుంటాం నేలరాలిన ఆ కన్నీటి బొట్టు రగిలిపోతుంది ఐదోతనం తుడిచేస్తే నుదుట చెదిరిన ఆ సింధూరం విస్ఫోటనమైంది రాక్షస మూకలు నక్కి ఉన్న చోటును మృత్యు మేఘమై కమ్మేసింది త్రివిధ దళాల సాక్షిగా మిషన్ల రూపంలో దూసుకెళ్లి ఉగ్రమూకలను మట్టు పెట్టింది ఇది ఇక్కడితో ముగిసిపోతుందని గట్టి హెచ్చరిక పంపింది అమాయకులను చంపడం కాదు బాధితులను ఏరి పడేయడమే లక్ష్యమని భారత్ దెబ్బ రుచి చూపిందని జై భారత్.. జై భారత్ సైన్యం అంటూ సెల్యూట్ చెప్పారు శ్రీపాల్ యాదవ్.

## అకాల వర్షంతో మామిడి రైతు విలవిల



భీమదేవరపల్లి, మే 07(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని రసూల్ పల్లి గ్రామానికి చెందిన కన్నెబోయిన స్వామి మామిడి తోట ఆరు ఎకరాల్లో మామిడికాయలు సోమవారం రాత్రి కురిసిన ఆకాల వర్షానికి నేలరాలాయి. ఈదురు గాలులకు మామిడి తోట కాయ కోసే దశకు వచ్చేసరికి కాయలు నేలపాలు కావడంతో సుమారు రూ.2 లక్షల నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఆర్టికల్చర్ అధికారులు, వ్యవసాయ అధికారులు మామిడి తోటను పరిశీలించి నష్టపరిహారం ఇచ్చి తమను ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నాడు.

# ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి

### - రైతులకు ఇబ్బందులు కలగనియొద్దు
### - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మరిపెడ,మే 07,మేజర్ న్యూస్(సూర్య):భూభారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టం ద్వారా సామాన్య ప్రజలకు సమస్యలు పరిష్కారం అవుతాయని ధాన్యం కొనుగోలులో వేగం పెంచి రైతులకు ఇబ్బంది లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం ఆయన మరిపెడ మండలం అబ్బాయపాలెం, యల్లంపేట మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అకస్మకింగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార శాఖ (ప్యాక్స్) ఆధ్వర్యంలో నడుస్తున్న అబ్బాయపాలెం,ఎల్లంపేట, ఐకెపి ఆధ్వర్యంలో గ్రామాలలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో ఎఫెక్యూ నామ్స్,నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యం కొనుగోలు చేస్తూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సూచించారు.ధాన్యం కొనుగోలు చేసిన రైతుల యొక్క వివరాలను ఆన్లైన్ లో నమోదు చేసి వెంటనే డబ్బులు పడేవిధంగా సంబధిత కేంద్రం అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.వాతావరణ పరిస్థితుల దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్స్,గన్ని సంచులు, కావలసిన అన్ని సౌకర్యాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం సూచించిన విధంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. రవాణా చేయు సందర్భంలో లారీలు,హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలనీ ఏలాంటి జాప్యం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్,జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు,స్థానిక తహసిల్దార్లు,సైదులు,సునీల్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# ఇష్టంతో కొలిస్తే కష్టాలు తొలగిపోతాయి






**వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ చకిలం రాజేశ్వరరావు.**

హసన్‌పర్తి మే 07, మేజర్ న్యూస్ (సూర్య). విశ్వమాత, జగత్ జనని, ఆది పరాశక్తి, పార్వతి దేవి అవతారం అయిన వాసవి కన్యకా పరమేశ్వరి అందరికీ ఆరాధ్య దైవమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ చెకిలం రాజేశ్వరరావు అన్నారు. బుధవారం హసన్‌పర్తి లక్ష్మి ఫంక్షన్ హాల్ లో వాసవి మాత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సంద్రు నాగేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పురోహితులు పాల్గొని ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ.. వాసవి మాతను ఇష్టంతో కొలిస్తే కష్టాలు తొలగిపోతాయన్నారు. వాసవి క్లబ్ సేవలను కొనియాడారు. విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టితో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు కార్యదర్శి చిదర పురవర్ధన్, కోశాధికారి నాగమల్ల మాధవ శంకర్, జిల్లా జాయింట్ సెక్రెటరీ అప్పని శంకర్, మాజీ అధ్యక్షుడు గౌరిశెట్టి కృష్ణమూర్తి, బెలిది లక్ష్మణ్, మంచెన శ్యామ్ సుందర్, చిదర కరంచంద్ ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు పడకంటి జ్యోతి, సంద్రు నిరోష, కట్కూరి రాధా, అనుఘం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.